




# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 25 జూలై 2025 పేజీలు 12


### కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రిలో

# సేవలు భేష్

- కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్
- సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ముందస్తు తనిఖీలు
- ప్రతి వార్డు కలయతిరిగిన కలెక్టర్
- సేవలపై రోగుల అభిప్రాయాల సేకరణ
- శానిటేషన్, డైట్, ట్రీట్మెంట్, మెడిసిన్స్‌పై సంతృప్తి
- సూపరింటెండెంట్ , ఆర్ఎంఓల నుంచి పలు వివరాల సేకరణ
- అందిస్తున్న సేవలను కలెక్టర్‌కు వివరించిన సూపరింటెండెంట్
- ఆసుపత్రుల అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం కావాలి
- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి కింగ్ కోఠి జిల్లా ప్రజాస్పత్రిని గురువారం సందర్శించారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సంతోష్ బాబు, ఆర్ఎంవో డాక్టర్ సాధన, డిసిహెచ్ఎస్ సూర్యశ్రీరావు కలెక్టరుకు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ అధికారులు, వైద్యులతో కలిసి ఆసుపత్రి అంతా కలియతిరిగారు. ప్రతి వార్డును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, సూపరిండెంట్ నుంచి వివరాలను అడుగుతూ ముందుకు సాగారు. ఎమర్జెన్సీ, ఆర్థోపెడిక్, ఫిజియో థెరపీ, ఎన్సీడీ, గైనిక్, బ్లడ్ బ్యాంక్ ఆంటీనెంటల్ వ్యాయామశాల, న్యూట్రిషనల్ కిట్ వార్డ్, ప్రసూతి గది లను పరీక్షించారు. అక్కడి వైద్యులు, సిబ్బందిని అడిగి... సేవలను ఆరా తీశారు. చికిత్స పొందుతున్న రోగులను అందిస్తున్న వైద్య విధానం పై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రత్యేకంగా శానిటేషన్, డైట్ , ట్రీట్మెంట్, మెడిసిన్స్ సేవలపై సంతృప్తిని వ్యక్తం చేశారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని

మిగతా 2లో



### వర్షాకాలం పూర్తయ్యే వరకు జిహెచ్ఎంసి

## హైడ్రాకు పూర్తి సహకారం ఉంటుంది

- జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ వెల్లడి
- వర్షాకాలం పూర్తి అయ్యే వరకూ జిహెచ్ఎంసి నుంచి హైడ్రాకు పూర్తి సహకారం ఉంటుంది: కమీషనర్ ఆర్.వి.కర్ణన్
- విపత్తు నిర్వహణకు హైడ్రా ప్రధాన బాధ్యత
- హైడ్రా టీంతో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో కలిసి పనిచేయాలి
- వర్షాకాల సీజన్‌లో నగర ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలి
- జీహెచ్ఎంసీ, హైడ్రా ట్రాఫిక్, ఫైర్ శాఖల అధికారుల సమన్వయ సమావేశంలో కమిషనర్ ఆర్ వి కర్ణన్ స్పష్టీకరణ





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మాన్సూన్ ఎమర్జెన్సీ విపత్తుల సమయంలో హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయంతో పనిచేసి నగర ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. విపత్తు నిర్వహణ, ప్రతిస్పందనకు హైడ్రా ప్రధాన బాధ్యత, మాన్సూన్ సీజన్ లో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు సాంకేతికంగా, లాజిస్టిక్, రిసోర్స్ పరంగా హైడ్రా కు వార్డు, సర్కిల్, జోనల్ వారిగా పూర్తి సహకారం అందించాలని అన్నారు.గురువారం సాయంత్రం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో వర్షాకాల సీజన్‌లో ఉత్పన్నమయ్యే సమస్యలను

మిగతా 2లో

# పెద్దమ్మ తల్లి మందిరం కూల్చివేతపై ఉద్రిక్తత

- బజరంగ్ దళ్,విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం
- ఎమ్మార్వోపై తీవ్ర ఆరోపణలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని పురాతన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని అధికార యంత్రాంగం అనూహ్యంగా కూల్చివేయడంతో నగరంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. షేక్‌పేట్ తహసీల్దార్ అనితారెడ్డి ఆధ్వర్యంలో వర్షంలోనూ పోలీసుల మద్దతుతో ఆలయాన్ని ధ్వంసం చేశారని బజరంగ్ దళ్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు.గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శేక్‌పేట్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బజరంగ్ దళ్ కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. తహసీల్దార్, రెవెన్యూ అధికారులు, పోలీసుల తోడ్పాటుతో మందిరాన్ని రహస్యంగా కూల్చివేసారని వారు ఆరోపించారు. గడిచిన బోనాల పండుగ ముగిసిన మరుసటి రోజే అధికారులు ఈ చర్యకు పాల్పడ్డారన్నది వారి వాదన. **అధికారుల పంతం.. భక్తుల కన్నీరు...** పురాతన ఆలయంగా, తరతరాలుగా భక్తులు పూజలు చేస్తూ వస్తున్న ఈ మందిరాన్ని కూల్చకూడదని కోరినప్పటికీ, ఎలాంటి నోటీసులు లేకుండానే

మిగతా 2లో





# మల్కాజిగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలి

## మంత్రి శ్రీధర్ బాబుకు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. గురువారం ఆయన, తెలంగాణ రాష్ట్ర ఐ.టి.శాఖ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి మంత్రి డి.శ్రీధర్ బాబుని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలని, అల్వాల్ లో సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని కోరారు. సర్వే నెంబరు 844లో హైదరాబాద్ - మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల భౌగోళిక సరిహ ద్దులు నిర్ణయించేందుకు ఏ.డి. సర్వే చేయించాలని, అల్వాల్ జొన్న బండ ప్రాంతంలోని సర్వే నెంబర్లు 22, 23, 582, 583 లలో భూమిని కబ్జా, అక్రమణాల నుండి కాపాడాలని ఎమ్మెల్యే కోరారు. దీనికి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, వెంకన్న పాల్గొన్నారు

# అర్చకులకు గ్రాట్యూటి బెనిఫిట్స్ అందించిన కమిషనర్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ వెంకట్రావు ప్రప్రదంగా అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుండి రిటైర్డ్ అయినటువంటి అర్చకులకు గ్రాట్యుటీ పత్రాలను అందించారు. గురువారం ఈ కార్యక్రమంలో సూర్యాపేట అన్నపూర్ణ సమేత విశ్వనాథ టెంపుల్ కు చెందిన వలివేటి వీరభద్ర శర్మ కు గ్రాట్యూటీ 8 లక్షలు, రామలింగేశ్వర స్వామి టెంపుల్ లో రిటైర్డ్ అయిన స్వీపర్ పాపమ్మ రూ. 8 లక్షల గ్రాట్యూటి, అర్చక రామలింగేశ్వర స్వామి టెంపుల్ కు చెందిన బాలకృష్ణకు ఆరోగ్య భీమా కింద 3 లక్షలు , రఘుపతి కి మెడికల్ కింద 15వేలు , నిజామాబాద్ కు చెందిన నీలకంఠేశ్వర స్వామి టెంపుల్ అర్చకులు సుహాస్ ఆశాయి కూతురి పెండ్లికి రూ .2 లక్షలు అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుండి విడుదల చేస్తూ వారికి సాంక్షన్ పత్రాలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, వెల్ఫేర్ బోర్డు సభ్యులు కాండూరి కృష్ణమాచారి, జక్కాపురం నారాయణస్వామి, ధూపదీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీకాంత్ స్వామి, అర్చక వెల్ఫేర్ బోర్డు రాష్ట్ర అధికారి అడిషనల్ కమిషనర్ శ్రీనివాస్ రావు, డి సి కృష్ణ ప్రసాద్, వివిధ జిల్లాల నుండి వచ్చిన అర్చకులు, అర్చక రాష్ట్ర జేఏసీ కన్వీనర్ బద్రి నారాయణ చార్యులు, పరాశరం రవీంద్ర చార్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకట్రావు ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులు, అర్చక



సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి,అర్చక ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు , పెన్షన్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ఏ విధంగా అర్చకులకు, ఉద్యోగులకు, ధూప దీప నైవేద్య అర్చకులకు వచ్చే బెనిఫిట్స్ , అందుకు అనుగుణంగా ఒక ప్రణాళిక రూపొందించి ఇవ్వడం వలన అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుండి నిధులు కేటాయించడానికి అవకాశం ఉంటుందని కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. వారం రోజులలో పూర్తిస్థాయి నివేదిక అందించాలని అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు కు సూచించారని తెలిపారు.

# గురు నానక్ యూనివర్సిటీ ఎస్ఏపీ నూతన బి.టెక్ ప్రోగ్రామ్‌ను ప్రారంభం

- ఎస్ఏపీ, జీఎన్యూ పరిశ్రమ కోర్సులతో ముందంజ
- భవిష్యత్ దృష్టికోణం కలిగిన శిక్షణా ప్రణాళిక అమలు




హైదరాబాద్ న్యూ సిటీ బ్యూరో : గురునానక్ యూనివర్సిటీ తన హైదరాబాద్ క్యాంపస్‌లో ఎస్ఏపీ సమన్వయంతో రూపొందించిన బి.టెక్ ప్రోగ్రామ్‌ను అధికారికంగా గురువారం ప్రారంభించింది. ఈ సందర్భంగా చాన్స్‌లర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ మాట్లాడుతూ "గురు నానక్ యూనివర్సిటీలో మేము జ్ఞానం, ఆవిష్కరణ, అవకాశాల ద్వారా భవిష్యత్తులను నిర్మించాలనే దృష్టితో ముందడుగు వేస్తున్నామని తెలిపారు. విద్యారంగం మరియు పరిశ్రమల మధ్య ఉన్న ఖాళీని తీర్చే దిశగా ఇది ఒక చారిత్రక నిర్ణయం. ఈ ప్రోగ్రామ్ విద్యార్థులకు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ నైపుణ్యాలను అందించేందుకు రూపొందించబడిందని పేర్కొన్నారు. ఈ గ్రాండ్ లాంచ్ ఈవెంట్‌లో హెచ్ సీ ఎల్, టెక్నాలజీస్, టీ సీ ఎస్, ఎల్ టీ ఐ, మైండ్‌ట్రీ, యూ ఎస్ టీ వంటి సాప్ నిపుణులను నియమించుకునే ప్రముఖ ఐటీ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారని చెప్పారు. ఈ ప్రోగ్రామ్ పరిశ్రమకు అనుగుణంగా విద్యను అందించాలన్న విశ్వవిద్యాలయ సంకల్పానికి నిదర్శనమన్నారు. శాప్ సర్టిఫైడ్ ట్రైనింగ్ పార్ట్‌నర్ల సహకారంతో రూపొందించిన ఈ కోర్సు ద్వారా విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఫార్చ్యూన్ 500 కంపెనీలు వినియోగించే శాప్ మాడ్యూళ్లపై ప్రాక్టికల్ అనుభవాన్ని పొందగలుగుతారని, ఈ ఆర్ పీ రంగంలో అవసరమైన ముందు వరుస (ఫ్రంట్-ఎండ్), వెనుక వ్యవస్థలు (బ్యాక్-ఎండ్) పరిజ్ఞానం ఈ కోర్సులో భాగంగా కలుగుతుందని, ఇది విద్యార్థుల ఉద్యోగ అవకాశాలను గణనీయంగా మెరుగుపరచడానికి దోహదపడుతుందని వివరించారు. వైస్ ఛాన్సలర్ డా. హెచ్.ఎస్. సైనీ మాట్లాడుతూ ఈ సాప్ ప్రారంభం మా అకడమిక్ వ్యవస్థలో ఒక విప్లవాత్మక అడుగు. పరిశ్రమలు వేగంగా మారుతున్న వేళ, మేము విద్యార్థులకు పోటీతత్వ సామర్థ్యాలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ట్రైనింగ్ %ఢ% ప్లేస్‌మెంట్స్ వినయ్ చోప్రా, ఎస్ఏపీ ఇండియన్ సబ్‌కాంటినెంట్ వైస్ ప్రెసిడెంట్ %ఢ% హెడ్ మిడ్-మార్కెట్స్ రాజీవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మ తల్లి మందిరం కూల్చివేతపై ఉద్రిక్తత

**మొదటి పేజి తరువాయి :** అధికారులు బుల్డోజర్ చర్యలకు దిగారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పెడుతున్న సమయంలో మందిరాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రహరీ, పైకప్పును తొలగించినట్టు సమాచారం. పోలీసుల అరెస్టులు %-% కలెక్టర్ అపాయింట్‌మెంట్ నిరాకరణ ఈ చర్యలపై కలెక్టర్‌ను కలవాలని యత్నించిన బజరంగ్ దళ్ కార్యకర్తలకు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని వారు ఆరోపించారు. నిరసనలో పాల్గొన్న సుభాష్ చందర్, మహేష్ యాదవ్, హర్షవర్ధన్, సత్యనారాయణ, కుమార్ యాదవ్, కిరణ్, మధు, రాజు, జైరామ్, ప్రవీణ్, అఖిల్, శివదేవ్ హర్షలను పోలీసులు అరెస్టు చేసి బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**విశ్వహిందూ పరిషత్ మండిపాటు %-% రజాకార్ల పాలన వ్యాఖ్యలు**

విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. "తెలంగాణలో రజాకార్ల పాలన కొనసాగుతోందనీ, హిందువులకు భద్రత లేదని ఈ చర్యలు స్పష్టం చేస్తున్నాయి" అని పేర్కొన్నారు. శేఖ్‌పేట్ ఎమ్మార్వోను వెంటనే సస్పెండ్ చేయాలని, ఆలయం ఉన్నదే చోట తిరిగి మందిరం నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బీజేపీ నేత మాధవి లత సందర్శన %-% అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు ఘటన స్థలాన్ని సందర్శించిన బీజేపీ నాయకురాలు మాధవి లత ఆలయ ధ్వంసాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది అక్రమ చర్య అని పేర్కొంటూ అధికారుల తీరును తప్పుబట్టారు. అయితే ఆమెను కూడా అక్కడి నుంచి పోలీసులు బలవంతంగా తరలించారు.ప్రభుత్వానికి హెచ్చరిక %-% విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నినాదం "మందిరం కూల్చిన అధికారులను సస్పెండ్ చేయకపోతే, రాష్ట్రవ్యాప్త ఆందోళన తప్పదు" అని బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ స్పష్టం చేశాయి. హిందువుల మనోభావాలను గౌరవించి తిరిగి మందిరాన్ని నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి.

# కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రిలో సేవలు భేష్




**మొదటి పేజీ తరువాయి** :సూపరిండెంట్‌కు సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న కారణంగా, ఆసుపత్రులను సిద్ధంగా ఉంచేందుకు పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో అణువణువును అద్భుతంగా నిర్వహిస్తున్నట్లుగా ప్రశంసించారు. సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని, మరింతగా సేవలను విస్తరించేందుకు కావాల్సిన ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని సూపరిండెంట్ కు హామీ ఇచ్చారు. ఆసుపత్రులను మరింతగా అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు కంటి విభాగానికి చెందిన మయోపియా సర్జరీకి కావలసిన పరికరాలను సమకూర్చుతానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రోగులకు వైద్యులు ప్రేమతో, ఓపికతో సేవలందించాలని కోరారు. ప్రతిష్టాత్మక కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రి రోగులకు సేవలు అందించడంలో ఘనపాటిగా నిలవాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆశా వర్కర్లు కలెక్టర్ తో ఫోటోలు దిగి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామకృష్ణ ,నాంపల్లి ఎమ్మార్వో మహమ్మద్ నయీముద్దీన్, డాక్టర్ జ్యోతిర్మయి, డాక్టర్ జయరాజ్, డాక్టర్ సోహెబ్, డాక్టర్ సబిత, డాక్టర్ శ్రీమంత్, ఇతర వైద్యులు, అడ్మినిస్ట్రేటర్ షాహిదా బేగం, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

**వర్షాకాలం పూర్తయ్యే వరకు జిహెచ్ఎంసి హైడ్రాకు పూర్తి సహకారం ఉంటుంది**

**మొదటి పేజీ తరువాయి :**

సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఇ, డి.ఇ.ఇ,ఏఈఈ, ట్రాఫిక్, ఫైర్, హైడ్రా అధికారుల మధ్య సమన్వయం పెంచేందుకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, హైడ్రా కమిషనర్ ఎ.వి రంగనాథ్ లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... వర్షాకాల సీజన్ లో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు హైడ్రా కు జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం సంపూర్ణంగా సహకరిస్తుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఓపెన్ నాలా డీ %-% సిల్టింగ్, నిర్వహణ, కొత్తగా నిర్మించిన సంపుల నిర్వహణ జిహెచ్ఎంసి చూసుకుంటుందని, లేక్ లలో నీటి నిల్వ స్థాయి సమాచారాన్ని హైడ్రాతో పంచుకుంటూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తామని అన్నారు. హైడ్రా కమిషనర్ ఎ.వి రంగనాథ్ మాట్లాడుతూ... నగరంలోని 11 అండర్ పాస్ ల నిర్వహణ బాధ్యత హైడ్రా తీసుకుంటుందని చెప్పారు. ఫ్లై ఓవర్ ల పై వర్షపు నీరు నిలువకుండా చూసేందుకు వర్షపు నీరు వెళ్లే మార్గాలను క్లీనింగ్ బాధ్యత తాము చేస్తామని అన్నారు. క్యాచ్ పిట్ లలో డీ సిల్టింగ్ బాధ్యతలను, నాలా సేఫ్టీ ఆడిట్ బాధ్యతలు తాము చూస్తామని అన్నారు. క్యాచ్ పిట్ లలో డీ సిల్టింగ్ చేయగా వచ్చే మట్టిని తరలించేందుకు వీలుగా వార్డు వారిగా ట్ పాయింట్ ల ఏర్పాటుకు జీహెచ్ఎంసీ సహకరించాలని రంగనాథ్ సూచించారు.సమావేశంలో జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, హేమంత్ సహదేవరావు, రవి కిరణ్, వెంకన్న, చీఫ్ ఇంజనీర్ రత్నాకర్, ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, లేక్స్ చీఫ్ ఇంజనీర్ కోటేశ్వర రావు, డి ఎఫ్ ఓ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# సాధ్యం కాని చికిత్సను మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు చేసి చూపించారు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: 17 ఏళ్ల ఫరా అహ్మద్ ఎల్మీ చిన్నప్పటి నుంచీ చాలా నొప్పితో గడిపాడు. ఏడేళ్ల వయసులో అతనికి మెదడులో నీరు చేరి(హైడ్రోసెఫాలస్) తేలడంతో,సోమాలియాలో ఆపరేషన్ చేసి, మెదడులోని నీటిని పొట్టలోకి పంపే పైపు (షంట్) పెట్టారు. ఆ ఆపరేషన్ తో అతనికి నయం కాకపోవడం తో ఎనిమిది దేశాలకు వెళ్లాడు,ఆపరేషన్లు విఫలమయ్యాయి, నిరంతరం నొప్పితోనే ఉన్నాడు .ఫరా హైదరాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ కు వచ్చేసరికి,అతని పొట్టకు అప్పటికే సోమాలియా లో ఒక ఆపరేషన్ అయ్యింది, అంతేకాక కొలస్టోమీ బ్యాగ్ (మల విసర్జన కోసం బయట ఉండే సంచి) ఉంది. పొట్ట పై పాలు చోట్ల గాయాల వల్ల మలం బయటకు లీక్ అవుతోంది. మెదడులోని పైపు పాడై, చీము పట్టింది, అసాధారణ రంధ్రాల ద్వారా మలం బయటకు రావడం (ఎంటెరోక్యూటేనియస్ ఫిస్టులా)అనేది చాలా ప్రాణాంతకర ప్రమాదకర మైన పరిస్థితి, మెడికవర్ హాస్పిటల్స్‌లో జరిపిన వివరణాత్మక స్కాన్ (సిటీ స్కాన్) ద్వారా భయంకరమైన విషయాలు బయటకు రావడం తో,మెదడు లో పైపు చుట్టలు చుట్టుకొని,చీము తో నిండి ఉంది,చిన్న ప్రేగు భాగాలు ఒకదానికొకటి పొట్ట గోడకు అతుక్కుపోయాయి,రంధ్రాల నుండి మలం బయటకు రావడంతో,పొట్టలోని కొన్ని చిన్న గడ్డ ల్లో క్షయ (టీబీ)ఉన్నట్లు తేలింది.ఈ కష్టమైన, పలు విభాగాల వైద్యులు కలిసి చేసిన ఆపరేషన్ లో, జనరల్ సర్జన్ డాక్టర్ వెంకట పవన్ కుమార్, మెడికవర్ న్యూరోసర్జరీ బృందంతో కలిసి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. అపెండిక్స్ ఆపరేషన్ (అపెండెక్టమీ) చేశారు, పొట్టలోని టీబీ కోసం మందులు(యాంటీ-ట్యూబర్ కులోసిస్ చికిత్స)ఇవ్వడం ప్రారంభించారు. డాక్టర్ వెంకట పవన్ కుమార్ మాట్లాడుతూ,ఈ కేసు చాలా క్లిష్టమైన అరుదైనది. మెదడు,ప్రేగు, పొట్ట గోడ వంటి చాలా ముఖ్యమైన భాగాలు ఇందులో పాడయ్యాయి. అంతే కాకుండా, రోగికి పొట్టలో టీబీ వంటి దాగి ఉన్న ఇన్ఫెక్షన్లు కూడా ఉండటం వల్ల, కోలుకోవడం మరింత కష్టమైందని అన్నారు.ఇది కేవలం ఇతర దేశాలలో చికిత్స విఫలమైన కథ కాదు, ప్రపంచం లోని అతి కష్టమైన ఆపరేషన్లను కూడా చేసే సామర్థ్యం, ఆధునిక పరికరాలు, అన్ని విభాగాల వైద్యులు కలిసికట్టుగా పనిచేసే నైపుణ్యం ఇప్పుడు భారతదేశానికి ఉన్నాయి. మెడికవర్ హాస్పిటల్స్ ఉన్నతమైన, నైతికమైన అందరికీ అందుబాటులో ఉండే వైద్య సేవలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.ఈ కార్యక్రమంలో, డా. వెంకట పవన్ కుమార్(జనరల్ సర్జన్), డా. దామోదర్ (ట్రామా సర్జన్),డా. వేణుగోపాల్ (అనస్థీషియాలజిస్టు) ,మెడికవర్ న్యూరోసర్జరీ బృందం కలిసి ఈ భారీ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు.

# హెచ్‌పీవీ వ్యాధుల నివారణకు ముందుజాగ్రత్త చర్యలపై సీరం సంస్థ అవగాహన సదస్సు




కొండాపూర్ మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా హెచ్‌పీవీ వైరస్ కారణంగా గర్భాశయ క్యాన్సర్‌తో పాటు ఇతర ప్రాణాంతక క్యాన్సర్లపై అవగాహన కల్పించేందుకు సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా చేపట్టిన ప్రచారంలో భాగంగా "కాంకర్ హెచ్‌పీవీ అండ్ క్యాన్సర్ కాన్‌క్లేవ్ 2025" హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. గర్భాశయ క్యాన్సర్ భారతదేశంలో మహిళలలో రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా నిలిచిన తరుణంలో ప్రతి ఏడాది 1.23 లక్షలకు పైగా కొత్త కేసులు నమోదవుతుండగా 77 వేలకుపైగా మరణాలు సంభవిస్తున్నాయి. హెచ్‌పీవీ వల్ల వల్వా, యోని, పాయువు, పురుషాంగం, ఒరోఫారింక్స్ వంటి భాగాల్లోనూ క్యాన్సర్లు ఏర్పడుతున్నట్లు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమావేశంలో ప్రసూతి, గైనకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ, శిశు వైద్యం రంగాలకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని హెచ్‌పీవీ వ్యాధులపై ప్రజల్లో ఉన్న అవగాహన లోపాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యాక్సినేషన్ ద్వారా ముందస్తు నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్‌లోని కృష్ణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎం. త్రిపురసుందరి అధ్యక్షత వహించారు. చిన్న వయసులోనే వ్యాక్సిన్ వేయడం ద్వారా హెచ్‌పీవీ సోకే ప్రమాదాన్ని తగ్గించవచ్చని నిపుణులు సూచించారు. సెర్వావాక్ పేరుతో సీరం సంస్థ అభివృద్ధి చేసిన స్వదేశీ క్వాడ్రివాలెంట్ వ్యాక్సిన్ ఇప్పుడు బాలురు, బాలికలకు అందుబాటులో ఉండడం ప్రజారోగ్యంలో మైలురాయిగా అభివర్ణించబడుతోంది. కార్యక్రమం చివర్లో సీరం సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరాగ్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ ప్రజల్లో హెచ్‌పీవీ పై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు ముందస్తు చర్యల కోసం వైద్యులు, సామాజిక సంస్థలు, తల్లిదండ్రులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో సకాలంలో సమాచారం కలిగి ఉండే విధంగా దేశవ్యాప్తంగా జరగనున్న కార్యక్రమాల ద్వారా హెచ్‌పీవీ వైరస్ వల్ల కలిగే వ్యాధులను పూర్తిగా నివారించవచ్చని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# గీతం విద్యార్థినికి ప్రతిష్టాత్మక ఐవీఐ బ్రియాన్ హెూల్డెన్ యంగ్ ఆప్టోమెట్రీ రీసెర్చర్ రోలింగ్ ట్రోఫీ

## ఆప్టోమెట్రీ రంగంలో ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి గుర్తింపు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు వర్ధమాన పరిశోధకురాలు జంగ పల్లి వర్ష, ఆప్టోమెట్రీ రంగం లో ప్రతి ష్టాత్మకమైన జాతీ య గుర్తింపు అయిన ఐవీఐ బ్రియాన్ హెూల్డెన్ యంగ్ ఆప్టోమెట్రీ రీసెర్చర్ రోలింగ్ ట్రోఫీని అందుకున్నారు. ప్రముఖ నేత్ర వైద్య సంస్థ ఎల్.వీ. ప్రసాద్ నేత్ర వైద్యశాల (ఎల్వీపీఈఐ) సహకారంతో గీతం ఆప్టోమెట్రీ కోర్సును నిర్వహిస్తున్న విషయం విదితమే.భారతదేశంలో కంటి సంరక్షణను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించిన ప్రముఖ లాభాపేక్ష లేని సంస్థ ఇండియా విజన్ ఇన్ స్టిట్యూట్ (ఐవీఐ) ఈ అవార్డును ప్రకటించింది. యువ దృష్టి శాస్త్ర నిపుణులలో బలమైన పరిశోధన సంస్కృతిని పెంపొందించాలనే ఐవీఐ లక్ష్యాన్ని బ్రియన్ హెూల్డెన్ యంగ్ ఆప్టోమెట్రీ రీసెర్చర్ రోలింగ్ ట్రోఫీ ప్రతిబింబిస్తుందని ఐవీఐ ముఖ్య కార్యనిర్వహణా ధికారి వినోద్ డేనియల్ అన్నారు. విద్యార్థుల కెరీర్ ప్రారంభంలోనే అసలైన, ప్రతి భావంతమైన పరిశోధనలను ప్రోత్సహించడం ద్వారా, మనదేశం యొక్క పెరుగుతున్న కంటి సంరక్షణ డిమాండ్లను తీర్చగల, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఆప్టోమెట్రీ రంగాన్ని రూపొందించాలని తాము ఆశిస్తు న్నామన్నారు. జంగపల్లి వర్ష సాధించిన విజయాన్ని గీతం, ఎల్వీపీఈఐ సీనియర్ నాయకత్వం ప్రశంసించింది. గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావుబీ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మబీ స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతాహర్ రెజా, ఎల్వీపీఈఐ శాస్త్రవేత్త-నెట్ వర్క్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ ఆర్. భరద్వాజ్‌బీ రిజిస్ట్రార్ విజయ్ కుమార్‌బీ గీతంలో నిర్వహిస్తున్న ఆప్టోమెట్రీ కార్యక్రమ సమన్వయకర్త ప్రొఫెసర్ టి.విశ్వం తదితరులు వర్షను అభినం దించారు.ఎల్వీపీఈఐ భాగస్వామ్యంతో గీతం, ఆప్టోమెట్రీ, దృష్టి శాస్త్రాల రంగంలో విద్యా నైపుణ్యం, ఆవిష్కరణలను పెంపొందిస్తూనే ఉందన్నారు. అత్యాధునిక పరిశోధన, వాస్తవ ప్రపంచ ప్రభావం ద్వారా విద్యార్థులను శక్తివంతం చేయడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను ఈ విజయం మరింత బలోపేతం చేస్తుందని అభిప్రాయపడ్డారు.

**బహిరంగ ప్రకటన**

ఇందు మూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ దొమ్మాటి శ్రీనివాసులు తండ్రి : డి. రాముడు, నివాసం: ఇంటి నెం. 10-2/59/1, రోడ్ నెం. 1, భరత్‌నగర్, రాంపల్లి, కీసర మండలము, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గారికి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, శామీర్‌పేట్ మండలము లక్ష్మాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని శ్రీ సూర్య నగర్ ఎంక్లెవ్ సర్వేనెంబర్ 158 లో ప్లాట్ నెంబర్ 47, వీస్తీర్ణం 300.0 గజాల స్థలము గలదు. దీనికి హద్దులు: ఉత్తరం: 30 ఫీట్ల రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 48, తూర్పు: 25 ఫీట్ల రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 55, గలవు. ఇట్టి ప్లాటుకు సంబంధించిన లింకు సేల్ డీడ్ దస్తావేజు నెం. 876/2016, సబ్ రిజిస్టర్ శామీర్‌పేట్ గలది లక్ష్మాపూర్ నుండి శామీర్‌పేట్ వైపు బైక్ పై వస్తుండగా తేది : 21-07-2025 సోమ వారం రోజున పోయినది. ఇతరులు ఎవరైన ఈ దస్తావేజు ద్వారా ఎలాంటి క్రయ విక్రయాలు జరిపినా చెల్ల నేరదు. పై నంబర్ గల దస్తా వేజు దొరికినా, ఇట్టి స్థలము పై ఎవరికి ఎలాంటి ఆక్షేపణలు ఉన్నా ఈ క్రింది అడ్రస్‌కు 7 రోజులలో తెలుపగలరు. తరువాత వచ్చే ఆక్షేపనలు స్వీకరించబడవు.

ఇట్లు
**యల్. నరేష్ బాబు,** అడ్వకేట్,
ఇంటి నెం. 4-70/16, ఈస్ట్ గాంధీనగర్,
నాగారం, కీసర మం॥, మేడ్చల్ మల్కాజిగిరి
జిల్లా సెల్: 9177558183, 9347025494.

# బైలేటరల్ ప్రాక్సిమల్ హ్యూమరస్ ఫ్రాక్చర్ సర్జరీ విజయవంతం: రెనోవా సెంచరీ హాస్పిటల్స్

## సంక్లిష్టమైన సర్జరీలు అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో అందుబాటు ధరలలో పరిష్కారం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఖమ్మం జిల్లా, ఖానాపురం హవేలి, రోటరీ నగర్‌కు చెందిన 62 ఏళ్ల వ్యక్తి జారి పడి నెల రోజులుగా రెండు భుజాలలో తీవ్రమైన నొప్పి,వాపు,గాయాలు రెండు చేతులను కదపలేక సమస్యలతో కారణం గా ,చికిత్స కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్ రెనోవా హాస్పిటల్స్ వైద్యులను సంప్రదించారు."బైలేటరల్ ప్రాక్సిమల్ హ్యూమరస్ ఫ్రాక్చర్" తో బాధపడుతున్నారని తప్పనిసరి సర్జరీ చేయాలని, దీంతో బైలేటరల్ ప్రాక్సిమల్ హ్యూమరస్ ఫ్రాక్చర్ చికిత్స కోసం ఖమ్మం, హైదరాబాద్ లోని ప్రముఖ హాస్పిటల్స్ ను సంప్రదించి పరీక్షలు నిర్వహించి ఎక్కువ ఖర్చు అవుతుందని తేలడంతో, రెనోవా సెంచరీ హాస్పిటల్స్ ను నేరుగా సంప్రదించారు. వారి కేసును పరిశీలించిన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, డా.హిమకాంత్ లింగాల, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ఆంకోసర్జన్ సహచర వైద్య బృందం డా.విజయ్ కుమార్ రెడ్డి , కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్, చీఫ్ ట్రామా సర్జన్,డా.అనూప్ రెడ్డి సామ , కన్సల్టెంట్ షోల్డర్, స్పోర్ట్స్ సర్జన్ వారు ఈ కేసును ఛాలెంజ్ గా పరిగణించి చికిత్సను ప్రారంభించారు .సర్జికల్ బృందం బైలేటరల్ ప్రాక్సిమల్ హ్యూమరస్ ఫ్రాక్చర్ చికిత్సపై ప్రణాళికాబద్ధంగా ముందుకు కదిలి కుడి భుజానికి రైట్ రివర్స్ షోల్డర్ ఆర్థ్రోప్లాస్టీ ఫిలోస్ ప్లేట్ ఫిక్సేషన్ ఉపయోగించి ఎడమ భుజానికి ఓపెన్ రిడక్షన్ అండ్ ఇంటర్నల్ ఫిక్సేషన్ సర్జరీ ని విజయవంతం గా పూర్తి చేశారు.వారు అందించిన శస్త్ర చికిత్సా నంతరం సేవలతో పేషెంట్ పూర్తి ఆరోగ్యంతో కేవలం వారం రోజుల్లోనే హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యారు.ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డా.విజయ్ కుమార్ రెడ్డి, డా.అనూప్ రెడ్డి సామ వెల్లడిస్తూ,ఎంతో సంక్లిష్ట మైన ఈ శస్త్ర చికిత్సను 6 నుండి 8 గంటల పాటు శ్రమించి తమ బృందం విజయవంతంగా పూర్తి చేయడం పట్ల సంతోషంగా ఉందని చెప్పారు. ఇలాంటి అరుదైన సంక్లిష్టమైన సర్జరీలను చాలా తక్కువ మందిలో చూస్తుంటామని, అందులోనూ పేషెంట్ కుటుంబ సభ్యుల ఆర్థిక స్థితిని పరిగణ లోకి తీసుకోని సాధ్యమైనంతవరకు తక్కువ ఖర్చుతో ఎక్కడ రాజీ లేకుండా చికిత్స అందించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా, ఈ విజయంలో తమకు పూర్తి స్థాయిలో సహకారం అందించిన వైద్యులు,నర్సింగ్ పారామెడికల్ సిబ్బంది, ఇతర సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.సంక్లిష్టమైన, అరుదైన ఆర్థోపెడిక్ సమస్యలకు,అత్యంత అధునాతన మైన సాంకేతిక పరిజ్ఞానం, అంతర్జాతీయ స్థాయి చికిత్సా సదుపాయాలు ఉపయోగిస్తూ, మెరుగైన అత్యుత్తమ వైద్య చికిత్సలను సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే విధంగా అందిస్తున్నామని, ఈ సేవలను అవసరమైన వారు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ అధునాతన ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తీసుకురావాలనే రెనోవా సెంచరీ హాస్పిటల్స్ లక్ష్యాన్ని నెరవేర్చింది.ఈ సందర్భంగా పేషెంట్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, రెనోవా సెంచరీ హాస్పిటల్స్ వైద్యులు ఎంతో నమ్మకం కలిగించి తిరిగి ఆశలు చిగురించేలా చేశారని చెప్పారు. ఎంతో నైపుణ్యం,నిబద్ధతతో విజయవంతంగా చికిత్స అందించించిన వైద్య బృందానికి, నర్సింగ్, ఇతర సిబ్బందికి ఎంతో ఋణపడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ ఆర్థోపెడిక్,చీఫ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్,డా.ఎ.బి. సుహాస్ మసిలామణి, కన్సల్టెంట్ స్పైన్ సర్జన్ డా.విష్ణు ,సిఓఓ రెనోవా గ్రూప్ హాస్పిటల్స్ రవీంద్రనాథ్ గరగ లతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE IIIRD ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM - IIIRD A.J.M.F.C. COURT MEDCHAL - MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI.
O.S.NO. 540 OF 2025

Between:
Smt. Gadwala Venkatamma & (4) Others ...Plaintiffs
And
The Tahsildar, Malkajgiri Mandal & Another ...Defendants
To,
All Concerned

Whereas the above named Plaintiffs filed the above Suit against them for Declaration of Plaintiffs as legal heirs of late Gadwala Somaiah, pertains to the suit schedule property i.e. All that the residential house bearing H.No. 29-1375/2/17B, on Plot No. 5A, admeasuring 104.0 Sq.Yds., or 86.94 Sq.Mtrs., with a plinth area of 100.0 Sft., of ACC Roof, under Survey Nos. 317, 333 & 334, situated at Deendayal Nagar, Neredmet, Under Malkajgiri Muncipality & Mandal, Ranga Reddy District, and bounded by North : : 20'.0" Wide Road, South : : Plot No. 5, East : Neighbours' Plot, WEST : : Neighbours' Land. Please take the notice that the above O.S. stands posted to 13.08.2024 for your appearance. You are required to appear before above Hon'ble court at 10:30 A.M. on the above date either in person or through an advocate, failing which the matter will be decided ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT )
Sd/- K. Sasidhar Kumar, Advocate,
Flat No - 403, Block No - 5, Prajay Nivas Phase - 2 Mohan Nagar,
Kothapet, Hyderabad - 500102.
Cell No: 9391152589

IN THE COURT OF THE HON'BLE I ADDLSENIOUR CIVIL JUDGE MM DIST AT : MALKAJGIRI
O.S.No. 390 of 2025

Between:
1. Smt. KAMTAN CHAMPAVATHI, W/o Late KAMTAN PRABHU, aged about 65 Years, Occ: H/W, 2. Sri. KAMTAN SATISH KUMAR, S/o Late KAMTAN PRABHU,aged about 51 Years, Occ: Pvt. Emp, 3. Sri. KAMTAN SANJEEV KUMAR, S/o Late KAMTAN PRABHU, aged about 47 Years,Occ: Pvt. Emp, 4. Sri. KAMTAN SACHIN KUMAR, S/o Late KAMTAN PRABHU aged about 44 Years, Occ: Pvt. Emp 5. Smt. ANDOLE ANURADHA, W/o Sri. A.SHYAM RAO, aged about 42 Years, Occ: H/W, 6. Smt. SULEGAO SANGEETA, W/o Sri. S.SHRIPADA, , aged about 51 Years, Occ: Pvt. Emp,
All are Residents of Plot No.92, Basava Nagar Colony,Allipur Village, Zaheerabad Mandal, Medak Dist; ...Plaintiffs
AND
1. R.Sammaiah, S/o R.Venkatesh, aged about 34 years,Occ: Business, R/oH.No: 1-111,Mallikarjuna Nagar, Peerzadiguda, Medipalli Mandal, M.M Dist
2. 2. All Concerned ...Defendants

Whereas, Smt. KAMTAN CHAMPAVATHI and others, have instituted the above suit for declaration to declare them as the Legal Heirs and successors ofLate KAMTAN PRABHU alias KAMTAN PRABHAKARfor schedule propertyAll That The Open Plot No.188, In Survey No.40, Admeasuring 400 Sq.Yards, Or 334.4 Sq.Metres, Situated At Ward No.12, Block No.1, (Gopalakrishnapuram Colony) Bandlaguda Village, Uppal Mandal, Under GHMC Hayathnagar Circle, Medchal -Malkajgiri District, Telangana and bounded on the,North:25" Wide Road, South: Plot No 201, East: Plot No 189, West :Plot No 187.

The above case is posted to 28-07-2025 at about 10-30 Am for filing any objection from any one for if no objection will receive from any one the matter will be decided on merits before the said Hon'ble Court.

(BY THE ORDER OF THE HON'BLE COURT)
M/s.D.MADHUKER REDDY
P.SANGAMESHWAR, Advocates
H.No.5-31,Buddha Nagar,
Peerzadiguda,Uppal Depot,
Medipalli Mandal, MM Dist.

# హైదరాబాద్‌లో అంకురా పాల బ్యాంక్ ప్రారంభం





గచ్చిబౌలి మేజర్ న్యూస్ : నయనశిశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా మరో ముందడుగు వేస్తూ అంకురా హాస్పిటల్స్ కేంద్రంగా 'అంకురా ధాత్రి పాల బ్యాంక్' ను ప్రారంభించారు. ఈ మిల్క్ బ్యాంక్ ద్వారా తల్లిపాల అవసరాలను సమృద్ధిగా తీర్చే లక్ష్యంతో ముందుకు సాగుతోంది ఆసుపత్రి యాజమాన్యం. ఈ కార్యక్రమాన్ని పిజీఐఎంఈఆర్ (చండీగఢ్) నయనశిశు విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రవీణ్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ శ్రీశైలం కోతూరు, డాక్టర్ శ్రీనిధి తిరునగరి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సంతోష్ కుమార్ క్రాలేటి పాల్గొన్నారు. పాల దానం చేసిన తల్లుల నుండి సేకరించిన పాలను పూర్తి పరిశుభ్రతతో శుద్ధి చేసి, అల్ప బరువుతో జన్మించిన లేదా సమయానికి ముందే జన్మించిన శిశువులకు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తల్లిపాలు శిశువుల దేహ రక్షణా వ్యవస్థను బలపరిచే మంత్రంగా వైద్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ "ఒక్క చుక్క తల్లిపాలు ప్రాణదాయకం. అది శిశువు ప్రాణాన్ని నిలబెట్టే బలంగా ఉంటుంది" అన్నారు. డాక్టర్ శ్రీనివాస్ ముర్కి మాట్లాడుతూ "కాలొస్ట్రం అనే మొదటి పాలు శిశువు మెదడు, మానసిక అభివృద్ధికి, రోగనిరోధక శక్తికి అత్యంత కీలకం" అని చెప్పారు. అంకురా హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ వున్నం మాట్లాడుతూ "మా అన్ని ఆసుపత్రుల్లోని నయనశిశు విభాగాలకు ఈ పాల బ్యాంకును అనుసంధానించాం. ప్రతి శిశువుకు ఉత్తమ పోషణ అందించడమే మా సంకల్పం" అని వివరించారు. ఆరోగ్యవంతమైన తల్లులు తమ అదనపు పాలను దానం చేయాలని ఆసుపత్రి కోరుతోంది. పాల దానానికి ఆసక్తి ఉన్న వారు 98663 99788 నంబరుకు సంప్రదించి నమోదు చేసుకోవచ్చు.

# లులు మాల్‌లో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు

## • 3 రోజుల పాటు ఆర్మీ ఆయుధాల ప్రదర్శన • విశ్రాంత జవాన్లను సన్మానించనున్న లులు యాజమాన్యం

కూకట్ పల్లి మేజర్ న్యూస్, హైదరాబాద్ కూకట్ పల్లిలోని లులు మాల్ లో కార్గిల్ విజయ్ దివస్ వేడుకల్ని నిర్వహించనున్నట్లు రీజినల్ డైరెక్టర్ అబ్దుల్ ఖాదీర్ షేక్ తెలిపారు. భారత సైన్యం ఆధ్వర్యంలో విజయోత్సవం పేరిట ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 3 రోజుల పాటు జరిగే ఈ సంబరాలు.. ఈ నెల 25న ప్రారంభమై, 27న ముగుస్తాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ 3 రోజులు మాల్ లో భారత సైన్యం ఆయుధాలను ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. ఇండియన్ ఆర్మీ శక్తి సామర్థ్యాలను తెలిపేలా ఈ ప్రదర్శన ఉంటుందన్నారు. అంతే కాకుండా కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న హైదరాబాద్ కు చెందిన నాటి జవాన్లను ఘనంగా సన్మానించనున్నట్లు రీజినల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్, మాల్ మేనేజర్ ఎడిల్ అరసన్ వెల్లడించారు. మాల్ లో ఏర్పాటు చేసే ఆర్మీ ఆయుధాల ప్రదర్శనను సందర్శకులు ఉచితంగా చూడవచ్చని వివరించారు. పాఠశాల విద్యార్థులకు ఇదొక మంచి అవకాశమని, పాఠశాల యాజమాన్యాలు.. వారి విద్యార్థులను తీసుకు వచ్చి ప్రదర్శన చూసేలా



చేయాలని కోరారు. దీని వల్ల పిల్లలు భారత సైన్యం శక్తి సామర్థ్యాలు, గొప్పతనం తెలుసుకుంటారని చెప్పారు.

# కొండ హంశారామ్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

## సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) :అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ నుండి దేవరుప్పుల ఆంజనేయులు , పద్మ పాండురంగం ఆధ్వర్యంలో కొండ హంశారామ్ పుట్టినరోజును మిత్రులందరు కలిసి తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు కలిసి శాలువా తో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అలైబాలై తీసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు . అనంతరం కొండ హంశారామ్ తన పుట్టినరోజును గుర్తుపెట్టుకుని కుటుంబ సభ్యుల మధ్య ఒక వేడుకల జరిపినందుకు



ఆనందం వ్యక్తం చేశారు. నా పుట్టినరోజు కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరుప్పల ఆంజనేయులు,పద్మ పాండురంగం , నక్క రమేష్, దేవరుప్పుల కుమార్, దేవరుప్పుల విజయ్ కుమార్, మెరుగు మనోజ్ యాదవ్, పయ్యావుల సత్తయ్య, పూజారి సోమయ్య గౌడ్, గడమీ సత్యనారాయణ , దేవరుప్పుల బాలకృష్ణ, మల్లేష్ గౌడ్, తండు అంజయ్య గౌడ్, నామాల కృష్ణ, గంగాధర్, దేవేందర్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

## తెలంగాణ యువజన సంఘం నేతల వెల్లడి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందర హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు అన్నారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇతర నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడిగితే, అరెస్టులతో అణిచివేయాలని చూస్తున్నారని ఆవేదన చెందారు. నిరుద్యోగ యువతకు గెలిచిన ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నిరుద్యోగ భృతి, ఫీజు రియంబర్స్మెంట్, ఇంటర్నేషనల్ స్కూల్స్ ,స్పోర్ట్స్ స్కూల్ ,ఫీ రెగ్యులేషన్ కమిటీ, గురుకులాలకు సొంత భవనాలు ,రాజీవ్ యువ వికాస పథకం వంటి ఊసే లేదని చెప్పారు. జంబో జాబుల నోటిఫికేషన్ రిలీజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. హామీలను అటకెక్కించి రాష్ట్రంలో ఎమర్జెన్సీ ని నడుపుతున్నట్టుగా పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చకుంటే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోసూరి హరీష్, శ్రీనివాసరావు, బాషి పంగు సునీల్, రహిమత్పాషా, సంతోష్ రెడ్డి ,కోరెళ్ళ విప్లవ కుమార్ ,పుల్లూరి రాజ్ ,కారిపోతుల రాజకుమార్, నకిరేకంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఆలయ గోపురం కోసం రూ.15వేల విరాళం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీలో తాజాగా నిర్మించిన శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం విగ్రహం గోపుర నిర్మాణానికి విరాళం, కానుక అందించారు పీవీఎం కృష్ణారెడ్డి, సంస్థ టెక్నికల్ సెక్షన్ ఇన్‌ఛార్జ్‌గా పనచేస్తున్న పీవీఎం కృష్ణారెడ్డి ఆలయగోపురం నిర్మాణానికి రూ. 15వేలు విరాళంగా అందజేసారు. ఈ కానుక ఇవ్వడం తన అష్టంగా భావిస్తున్నట్లు కృష్ణారెడ్డి పేర్కొన్నారు!

# ఏఓసీ రోడ్లు, ఆర్‌కె పురం ఆర్‌ఓబీ పనులు ప్రారంభించాలి

## ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్కరాజ్ కన్నన్, మెట్రోపాలిటన్ ప్రాంతం, పట్టణ అభివృద్ధి శాఖ ప్రభుత్వ కార్యదర్శి కే.ఇలం బర్తిలను గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఏఓసీ పరిధిలో అదనపు రోడ్ల నిర్మాణానికి త్వరితగతన చర్యలు తీసుకోవాలని, నేరేడ్ మెట్ ఆర్ కె పురం ఆర్‌ఓబీ ఫ్లై ఓవర్ టెండర్ ప్రాసెస్ త్వరితగతిన పూర్తి చేసి, పనులు మొదలు పెట్టాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం వెస్ట్ మారేడుపల్లి జలమండలి జనరల్ మేనేజర్ కార్యాలయం లో జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ ని కలిసి గౌతంనగర్ డివిజన్ లోని ఐఎన్ నగర్ లో త్రాగునీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. తాను విన్నవించిన సమస్యలపై అధికారులు సాను కూలంగా స్పందించారని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, జేఏసీ వెంకన్న, గద్వాల వంశీ ముదిరాజ్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన డా. రవీంద్ర నాయక్

## వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి





సిటీబ్యూరో,మేజర్న్యూస్‌: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ఆరోగ్య సిబ్బందిని సమాయత్తం చేయడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డా. బి. రవీంద్ర నాయక్ గురువారం కొండాపూర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా డా. రవీంద్ర నాయక్ ప్రత్యేకంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలు,ఫార్మాసి,వార్డులను తనిఖీ చేయడమేగాక, ప్రత్యేకంగా వైద్య సేవలు పొందుతున్న రోగులవద్దకు వెళ్ళి,ఆసుపత్రి వైద్యులు,సిబ్బందిద్వారా లభిస్తున్న వైద్య సేవల గురించి పూర్తి వివరాలను అడిగితెలుసుకున్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని, దోమలు,ఈగల ప్రభావంవల్ల త్రాగునీరు కలుషితం అవుతుందని, పరిసరాలు అపరిశుభ్రంగామారడంవల్ల, ఆనేక వ్యాధులకు దారితీస్తుందని డా. రవీంద్ర నాయక్ అన్నారు. దోమలద్వారా మలేరియా, డెంగ్యూ,మెదడు వాపు,ఫైలేరియా,చికెన్ గున్యా,నీటి కలుషితంవల్ల, డయేరియా, కలరా,టైఫాయిడ్ మొదలగు వ్యాధులు సోకే అవకాశం ఉంటుందని,అందుకు వైద్య సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండి ప్రజలకు వైద్య సేవలు అందిం చాలనిఆయన సూచిం చారు. మందులు అన్ని అందు బాటులో ఉన్నాయో,లేవో గమనిం చాలని,అక్కడ ఉన్న సిబ్బందితో చర్చించి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచిం చారు. పేషంట్లతో చర్చించి వారికి వైద్య సేవలు ఏవిధంగా అందుతున్నాయో వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై గ్రామాలు,పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డా. రవీంద్ర నాయక్ చెప్పారు. స్వయం సహాయక బృందాలు,అంగన్‌వాడి కేంద్రాలు,ఏక్కడ సమావేశాలు నిర్వహించినా,తమ సిబ్బంది సీజనల్ వ్యాధులపట్ల,వ్యక్తిగత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చైతన్యం చేయడంలో కీలకపాత్రను పోషిస్తుందని ఆయన చెప్పారు. ఏక్కడైన సీజనల్ వ్యాధులు ప్రబలినట్లయితే వెంటనే వైద్య బృందాలు సందర్శించి అక్కడ ప్రజలకు వైద్యపరమైన చర్యలు తీసుకుంటారని ,ఆయన తెలిపారు. జిల్లా వైద్యాధికారులు,సిబ్బంది స్థానికంగా ఉండి ప్రజలకు,రోగులకు వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వేంకటేశ్వర్ రావుతోపాటు కొండాపూర్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్,డాక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# సేఫ్టీ , సెక్యూరిటీపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం

### – వెస్ట్ జోన్ అడీషనల్ డీసిపి గోవర్ధన్





రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. తమతమ సేఫ్టీ, సెక్యూరిటీపై ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించాలన్నదే పోలీస్‌శాఖ ముఖ్య ఉద్దేశం అని వెస్ట్ జోన్ అడీషనల్ డీసిపి టీ. గోవర్ధన్ స్పష్టం చేశారు. బుధవారం రాత్రి అడీషనల్ డీసిపి ఆద్వర్యంలో బోరబండ పీఎస్ పరిధిలోని సంజయ్‌నగర్, శ్రీరాంనగర్ బస్తీలలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి యజమానులు అలాగే అద్దెకు ఉంటున్న వారి పూర్తి వివరాలు సేకరించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడీషనల్ డీసిపి గోవర్ధన్ మాట్లాడుతూ గంజాయి, డ్రక్స్ లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవడంతో పాటు చుట్టుప్రక్కల ప్రజలు, రోడ్డుపై వెల్తున్న వారికి ఇబ్బందులు కలిగిస్తున్నారు. వారి కదలికలపై దృష్టి సారించడం అలాగే భద్రత పరంగ ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా 200 మంది అధికారులు, సిబ్బందితో నేడు కార్డన్ సెర్చ్ నిర్వహించి 220 నివాసాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని 29 ద్వీచక్ర వాహనాలను,3 ఆటో ట్రాలీలను స్వాదీనం చేసుకోవడంతో పాటు మద్యం సేవించి వాహనం నడుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేస్తు పీఎస్ పరిధిలో ఉన్న 9 మంది రౌడీ షీటర్స్, 7 మంది అనుమానస్పద యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌నగర్ డివిజన్ ఏసీపి రాఘువేందర్ రావు, సీఐలు సురేందర్, ప్రభాకర్, డీఐలు సైదులు, శ్రీకాంత్, సెక్టార్ ఎస్సైలు నాగుల్ మీర, స్వప్నా రెడ్డి, 10 సెర్చ్, 2 షిఫ్టింగ్ పార్టీలు, 2 ఇన్నర్, 4 ఔటర్ కార్డన్ టీములు, సిబ్బంది పాల్గొన్నారు.

# కిమ్స్-సన్‌షైన్ ఆసుపత్రి ఇంటర్నేషనల్ సెల్ఫ్-కేర్ డే సందర్భంలో యోగా వెల్‌నెస్ సెషన్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : ఇంటర్నేషనల్ సెల్ఫ్–కేర్ డే సందర్భంగా గురువారం కిమ్స్–సన్‌షైన్ హాస్పిటల్, బేగంపేట్‌లో "యోగ ఫర్ ఆల్" అనే ప్రత్యేక వెల్‌నెస్ కార్యక్రమాన్ని వైద్యులు, నర్సులు మరియు సిబ్బందికి అందించారు. సర్టిఫైడ్ యోగా పండితురాలు, థెరపిస్టు మరియు ఫేస్ యోగా నిపుణురాలు కార్తీని అంకుష్ ఆధ్వర్యంలో జరిగిన ఒక గంటపాటు సెషన్‌లో కుర్చీపై సులభంగా చేసే యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం, అలాగే దైనందిన స్వీయ సంరక్షణ కోసం ఉపయోగకరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా డా. ఏ.వి. గురువా రెడ్డి, కిమ్స్–సన్‌షైన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ "వైద్యులు మరియు సిబ్బందికి స్వీయ సంరక్షణ (Self-Care) అనేది విలాసం కాదు, అవసరం అన్నారు. ప్రతిరోజూ జాగ్రత్తగా శ్వాస వ్యాయామం, క్రమం తప్పకుండా వ్యాయామం, పోషకాహారం, మరియు తగినంత నిద్ర వంటి అలవాట్లు మన శరీరాన్ని ఆరోగ్యంగా, ఆనందంగా ఉంచడానికి అవసరం," అని అన్నారు. ఈ కార్యక్రమంతో ఆసుపత్రి సిబ్బంది రోజువారీ జీవితంలో యోగా మరియు మైండ్‌ఫుల్‌నెస్ ప్రాక్టీస్‌లను అవలంబించేందుకు ప్రోత్సహిస్తూ, సమగ్ర ఆరోగ్యం మరియు నిరోధక ఆరోగ్య సంరక్షణలో కిమ్స్–సన్‌షైన్ హాస్పిటల్ కట్టుబాటును బలపరిచింది.



# ఇంటింటి చెత్త సేకరణలో నిర్లక్ష్యాన్ని సహించను : డీసీ జకియా సుల్తానా



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇంటింటి చెత్త సేకరణలో స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్ లు నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జకియా సుల్తానా హెచ్చరించారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో పారిశుద్ధ్య అధికారులు, సిబ్బంది,స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్ల తో పారిశుద్ధ్య మెరుగుకై సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో డీసీ జకియా సుల్తా నా మాట్లాడుతూ..మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని 210 స్వచ్ఛ ఆటో ట్రిప్పర్లు ఇంటిం టి చెత్త సేకరణ చేపడుతున్నా, వివిధ ప్రాంతాలలో హాట్ స్పోట్స్, (అనాథరైజ్డ్ చిన్న చిన్న చెత్త ప్రాంతాలు), జీవీపీస్ (బహిరంగ చెత్త ప్రాం తాలు) అధికంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఇందుకు ప్రధాన కారణం స్వచ్ఛ ఆటో టిప్పర్ డైవర్ ఇంటింటి చెత్త సేకరణలో విఫలం అవుతున్నారని తెలి పారు. , చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహించరాదని, అట్టి వారిని ఏబిసి గ్రూ పులుగా విభజించాలని సూచించారు. ఏ-అంటే నిత్యం వచ్చేవారు బి-అంటే రోజు తప్పి రోజు వచ్చేవారు సి- అంటే ఎక్కువగా గైరు హాజరు,నిర్లక్ష్యంగా వ్యవ హరించేవారుగా చూడాలన్నారు. ఇక నుండి మన సర్కిల్లో సి-కేటగిరి అను వారు ఉండరాదని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో సర్కిల్ ఉప వైద్యా ధికారిణి డాక్టర్ కె.మంజు ల, శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్, రాంకీ సంస్థ సభ్యులు మేధా, జ్యోతి, శానిటరీ జవాన్లు, ఎస్ఎఫ్ఏలు, టిప్పర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఉద్యోగుల ఆరోగ్యాభివృద్ధికి క్రీడల పోటీ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఉద్యోగులలో ఉత్సాహాన్ని పెంపొందించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఎల్ఐసి ఆఫ్ ఇండియా అనేక కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా సౌత్ సెంట్రల్ జోన్ స్థాయిలో ఈ నెల 28, 29 తేదీలలో సికింద్రాబాద్ ఆర్ఆర్‌సీ గ్రౌండ్స్‌లో వాలీబాల్ మరియు అథ్లెటిక్ క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు ఎల్ఐసి సీనియర్ మేనేజర్ జి. మధుసూదన్ తెలిపారు. దోమలగూడలోని డివిజన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న ఆయన, ఉద్యోగుల్లో ఆరోగ్యవంతమైన జీవనశైలికి పురోగమించేందుకు ప్రతి సంవత్సరం క్రీడా పోటీలు నిర్వహించడం పరంపరగా కొనసాగుతోందని వెల్లడించారు. ఈ పోటీలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన దాదాపు 85 మంది ప్రతిభావంతులు హాజరుకానున్నారు. వాలీబాల్, పరుగు పందెం వంటి విభాగాల్లో పోటీలు జరుగుతాయని తెలిపారు. విజేతలకు జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు వివరించారు. ఉద్యోగుల మధ్య స్నేహభావాన్ని, ఆరోగ్యవంతమైన పోటీ ధోరణిని పెంపొందించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఉద్యోగ భారం, ఉద్యోగపు ఒత్తిడి కారణంగా చాలామంది తమ శారీరక దారుణ్యం మరియు మానసిక ప్రశాంతతపై శ్రద్ధ చూపడం లేదని, అలాంటి పరిస్థితుల్లో ఈ పోటీలు ఒక కొత్త ఉత్తేజాన్ని కలిగిస్తాయని అన్నారు. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అం దిం చనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సికిం ద్రాబాద్ డివిజన్ ఉద్యోగులు ఎంతో చొరవచూపుతున్నారని, పోటీల్లో పాల్గొన బోయే క్రీడాకారులకు తగిన ప్రాక్టీస్ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.

# నల్లపోచమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపనకు ఆహ్వానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని ద్వారకామయి కాలనీ ఫేస్– 2 ప్రెసిడెంట్, ఆలయ కమిటీ సభ్యులు గురువారం కార్పొరేటర్ సునీత శేఖర్ యా ద వ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. తమ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం, నల్లపోచమ్మ దేవాల యం విగ్రహప్రతిష్టాపన కార్యక్రమాలకు తప్ప కుండా హజరు కావాలని కోరుతూ కాలనీ ప్రెసిడెంట్, ఆలయ కమిటీ సభ్యులు కుమార స్వామి, పెంటయ్య యాదవ్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్‌ను ఆహ్వానించారు.

# కేర్ హాస్పిటల్స్ మలక్‌పేట్‌లో హై-రిస్క్ హార్ట్ వాల్వ్ సర్జరీ విజయం

## 29 ఏళ్ల యువతికి మిట్రల్ వాల్వ్ మార్పిడి శస్త్రచికిత్స



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మలక్‌పేట కేర్ హాస్పిటల్స్ వైద్యులు నల్లగొండ జిల్లాకు చెందిన 30 కేజీల బరువు ఉన్న 29 ఏళ్ల మహిళకి మిట్రల్ వాల్వ్ మార్పిడి శస్త్రచికిత్సను విజయవం తంగా నిర్వహించారు. ఇది చాలా క్లిష్టమైన హార్ట్ సర్జరీగా పరిగణించబడుతుంది. ఈ శస్త్రచికిత్స తెలంగాణ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జరగడంతో, హై-రిస్క్ హార్ట్ కేర్‌లో మరో కీలక విజయాన్ని సూచిస్తోంది.రజిత (పేరు మార్చబడింది ), శ్వాస ఆడకపోవడం దడ వంటి సమస్యలతో మలక్‌పేట లోని కేర్ హాస్పిటల్స్‌కు తరలించారు. తదుపరి వైద్య పరీక్షలలో ఆమె తీవ్రమైన మిట్రల్ వాల్వ్ వ్యాధితో బాధపడుతున్నట్లు వెల్లడైంది, ఈ పరిస్థితి ఎడమ గుండె గదుల మధ్య వాల్వ్ సరిగ్గా మూసుకుపోదు.ఆమెకు హైపోథైరాయిడిజం ఉంది .కార్డియోథొరాసిక్, వాస్కులర్ సర్జన్ డాక్టర్ సుధీర్ గండ్రకోట మాట్లాడుతూ,యువతలో మిట్రల్ వాల్వ్ సమస్యలు తరచూ బాల్యంలో వచ్చిన రుమాటిక్ జ్వరంతో సంబంధం ఉండవచ్చు. అప్పట్లో అది గుర్తించకపోయినా,కాలక్రమంలో గుండె కవాటాలకు నష్టం కలిగించవచ్చు. ఈ రోగి విషయంలో కూడా అలాంటి రుమాటిక్ సమస్యే కారణమై ఉండొచ్చని, ఇది చివరకు తక్షణం శస్త్ర చికిత్స అవసరమైన స్థితికి తెచ్చిందన్నారు. ఆమె వయస్సు ఉన్నప్పటికీ, ఆమె శరీర బరువు చాలా తక్కువగా ఉండడం తో ఈ కేసు చాలా క్లిష్టంగా మారింది. ఇది శస్త్రచికిత్సలో ప్రమాదాన్ని బాగా పెంచింది. ఆమెను పరీక్షించే సమయంలో, వైద్య బృందం ముందుగా తెలియని పాక్షిక మూర్ఛల సమస్యను కూడా గుర్తించింది. దీని వల్ల ఆమె ఆరోగ్య పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. ఈ కారణాల వల్ల, శస్త్రచికిత్స సమయం లో ఆమెకు 15% కంటే ఎక్కువ ప్రమాదం ఉందని లెక్కించారు ,ఇది సాధారణ ఆరోగ్యస్థితి కలిగిన వారి లో ఉండే 2% కంటే చాలా ఎక్కువ.వాస్కులర్ డాక్టర్ సుధీర్ గండ్రకోట నాయకత్వంలో, కార్డియాక్ టీం ముందు జాగ్రత్తగా ప్లాన్ చేసి, శస్త్రచికిత్స తర్వాత కూడా మంచి పరిరక్షణ అందించింది. ఈ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయ్యింది. నాలుగో రోజుకే రోగిని స్థిరమైన ఆరోగ్య పరిస్థితిలో డిశ్చార్జ్ చేశారు.ఈ ప్రక్రియ గురించి మాట్లాడుతూ,డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ,ఇది చాలా సున్నితమైన అధిక-ప్రమాదకర కేసు. రోగికి బరువు తక్కువగా ఉండడం, థైరాయిడ్ సమస్య ఉండడం, అలాగే అసలేం కారణమో తెలియని మూర్ఛలు రావడం వంటి సమస్యలు ఉన్నాయి. ఇవన్నీ కలిపి చికిత్సను చాలా కష్టతరంగా చేశాయి. కానీ మా బహుళ విభాగాల బృందం సమన్వయంతో స్పష్టమైన శస్త్రచికిత్సా ప్రణాళికతో ఈ ఆపరేషన్ ను సురక్షితంగా విజయవంతంగా చేశాం. ఇది మా బృందానికి గర్వంగా అనిపించే విషయం. కష్టమైన హార్ట్ సర్జరీలను నిర్వహించగల నైపుణ్యం కేర్ హాస్పిటల్స్ కి ఉందని ఈ విజయం చూపిస్తుందని తెలిపారు. మలక్‌పేటలోని కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్, "ఈ విజయవంతమైన శస్త్రచికిత్స మా ఆసుపత్రిలో ఉన్నతమైన వైద్య సేవలు, డాక్టర్ల సమిష్టి కృషికి మంచి ఉదాహరణ. ఎన్నో ఆరోగ్య సమస్యలతో ఉన్న ఒక అధిక ప్రమాదం ఉన్న రోగిని చికిత్స చేయడం చాలా సవాలుతో కూడిన విషయం. అయినప్పటికీ, మా బృందం అంకితభావంతో పనిచేసి ప్రపంచ స్థాయి వైద్యసేవలను అందించింది. అటువంటి ప్రతి విజయగాథ సంక్లిష్ట కార్డియాక్ కేర్‌లో సాధ్యమయ్యే సరిహద్దులను అధిగమించడంలో మా నమ్మకాన్ని బలోపేతం చేస్తుంది అన్నారు. ఈ కేసు ద్వారా కేర్ హాస్పిటల్స్ అధిక ప్రమాదంతో కూడిన హార్ట్ ట్రీట్మెంట్ పట్ల తీసుకునే బాధ్యతను చూపిస్తుంది. అలాగే కష్టం ఉన్న అరుదైన కేసులను జాగ్రత్తగా, కరుణతో విజయవంతంగా నిర్వహించే వారి వైద్య బృందం నైపుణ్యాన్ని కూడా హైలైట్ చేస్తుంది.



# 'మహావీర్ అవార్డ్స్' కోసం నామినేషన్ల ఆహ్వానం

## నాలుగు విభాగాలలో రూ. 40 లక్షల ప్రైజ్ మనీ

హైదరాబాద్, 24 జూలై 2025: భగవాన్ మహావీర్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా అద్వితీయమైన సేవలు అందిస్తున్న వ్యక్తులు, సంస్థలకు ప్రతిష్ఠాత్మక 'మహావీర్ అవార్డ్స్' అందిస్తూ వస్తోంది. అందులో భాగంగా 29వ మహావీర్ అవార్డ్స్ కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి నామినేషన్లను ఆహ్వానిస్తోంది. ఈ నామినేషన్లను ఆగస్టు 30వ తేదీ వరకు స్వీకరించనున్నారు. అహింస %ఊ% శాకాహారం, విద్య, వైద్యం, సామాజిక సేవ రంగాల్లో నిస్వార్థంగా సేవలందిస్తున్న వ్యక్తులు, సంస్థలు ఈ అవార్డులకు అర్హులు. ఎంపిక ప్రక్రియకు వివిధ రంగాల ప్రముఖుల జ్యూరీ ఉంది. దీనికి భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎంఎన్ వెంకటాచలయ్య అధ్యక్షత వహించనున్నారు. నాలుగు విభాగాల్లో ఈ అవార్డు ఇవ్వనున్నారు. ఒక్కో అవార్డు కింద రూ.10 లక్షల నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేయనున్నారు. ఈ అవార్డులను భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్లు, కేంద్ర మంత్రులు లాంటి ప్రముఖుల చేతుల మీదుగా అందించబడతాయి. నామినేషన్ ఫారం %షషష.ఎఎటుఘుఖుతీఎం.శీతీస్త్ర%. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఈ సందర్భంగా భగవాన్ మహావీర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ప్రసన్ చంద్ జైన్ మాట్లాడుతూ అహింస, శాకాహారం, విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల్లో సేవలందించే వ్యక్తులు, సంస్థలు దేశాభివృద్ధికి కీలకంగా నిలుస్తున్నారని తెలిపారు. ఎంతో మంది వీరులు గోప్యంగా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి వారి సేవలను గుర్తించడం, ప్రోత్సహించడం, గౌరవించడం మా లక్ష్యమన్నారు. **జ్యూరీ, అవార్డుల గురించి** : మహావీర్ అవార్డ్స్ జ్యూరీలో గత కొన్ని సంవత్సరాల్లో సేవలందించిన ప్రముఖ సభ్యుల్లో ఈ క్రింది వారు ఉన్నారు. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎంఎన్ వెంకటాచలయ్య, మాజీ ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డీవై చంద్రచూడ్, ప్రఖ్యాత సామాజిక సంస్కర్త పూజ్య ఆచార్య శ్రీ చందనాజీ మహారాజ్, తుగ్లక్ పత్రిక సంపాదకులు ఎస్ గురుమూర్తి, భారతీయ విద్యాభవన్ మంగళూరు కేంద్రం మాజీ చైర్మన్ ప్రొఫెసర్ బీఎం హెగ్డే, టీఎస్ కృష్ణమూర్తి, సెబీ మాజీ చైర్మన్ డీఆర్ మెహతా, భారత ప్రభుత్వ మాజీ కేబినెట్ కార్యదర్శి ప్రభాత్ కుమార్, భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జీఎస్ సింఘ్వి ఉన్నారు. ఇప్పటివరకు ఫౌండేషన్ దేశవ్యాప్తంగా 96 మంది వ్యక్తులు, సంస్థలను గౌరవించింది. వీరి సేవలు దేశంలో అవసరమున్న ప్రజలకు అంకితంగా ఉన్నాయి. ఈ 96 అవార్డులలో, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు అవార్డులు లభించాయి. ఈశాన్యంలోని అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, మణిపూర్, దక్షిణాదిన తమిళనాడు వరకు వివిధ సేవా కార్యక్రమాలకు ఈ అవార్డులు లభించాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో 1996 నుంచి అవార్డు గ్రహీతలు.. ప్రేమ హాస్పిటల్ విశాఖపట్నం డాక్టర్ ఎస్వి ఆదినారాయణరావు 2003, స్వామి వివేకానంద యూత్ మూవ్‌మెంట్ విశాఖపట్నం 2015, భగవాన్ మహావీర్ జైన్ రిలీఫ్ ఫౌండేషన్ ట్రస్ట్ హైదరాబాద్ 2018, శ్రీ జస్రాజ్ శ్రీశ్రీమల్ హైదరాబాద్ 2022. సంప్రదింపుల కోసం: సమ్తా లఖాని, కోఆర్డినేటర్, భగవాన్ మహావీర్ ఫౌండేషన్ - 91 99623 40367

# బోరెవెల్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురు వారం కార్పొరేటర్ శ్రవణ్, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మారుతీనగర్ లో బోర్ వెల్ మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. అనంత రం సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ బేబీ పాండ్ వద్ద దాదాపు రూ10 లక్షలతో నిర్మించ నున్న 2 బోర్లు, పైప్ లైన్ పనులకు అధికా రులతో కలిసి స్థల పరిశీలన చేశారు. త్వరగా ఈ పనులు పూర్తి చేస్తామని అధికారులు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈ మహేష్, ఏఈ నవీన్, రమేష్, రవి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రపురిపై ఆరోపణల నేపథ్యంలో మీడియా సమావేశం

## "విషయము" పేరిట సమావేశం ఆహ్వానం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: చిత్రపురి కాలనీపై జరుగుతున్న ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు ఒక ప్రత్యేక మీడియా సమావేశాన్ని "విషయము" పేరిట నిర్వహిం చనున్నామని చిత్రపురి కాలనీ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దీనికి సంబంధించి గత 3-4 రోజులుగా అందరికీ సమాచారం ఇస్తున్నారు. ఈ సమావేశం జూలై 25, శుక్రవారం మధ్యాహ్నం 2:30 గంటలకు, ప్రొడ్యూసర్ కౌన్సిల్ హాల్, ఫిల్మ్ ఛాంబర్, ఫిల్మ్ నగర్ లోని జరగనుందని, ఈ కార్యక్రమానికి రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు, సినిమా పరిశ్రమ ప్రముఖులు, మీడియా మిత్రులు, సంబంధిత సంఘాలకు ఆహ్వానం పలుకుతున్నారు. ఈ సమావేశంలో చిత్రపురిపై జరుగుతున్న ఆరోపణల వెనుక ఉన్న యదార్థం ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా ఉంది. పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు బలవంతంగా ఆరోపణలు చేయడం వల్ల చిత్రపురి కమిటీని మచ్చలపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.చిత్రపురిపై ఆరోపణలు చేస్తున్నవారు తమ వైఖరిని మీడియా ముందు వివరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని అనిల్ కుమార్ వల్లభనేని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆయన ఈ సమావేశం పూర్తిగా ప్రజలకు వాస్తవాలు తెలియజేసే వేదికగా నిలుస్తుందని స్పష్టం చేశారు. చిత్రపురిపై జరుగుతున్న దుష్ప్రచారాలను ఆపడానికి ఇది ముఖ్యమైన అవకాశం అని అనిల్ వల్లభనేని పేర్కొన్నారు.

# దత్త నగర్‌లో ఉచిత మెడికల్ క్యాంపు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉచిత మెడికల్ క్యాంపులను ఉపయోగించుకొని ప్రజలు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ అన్నారు. ఈ మేరకు గురువారం హిమాయత్ నగర్ డివిజన్లోని దత్త నగర్ లో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపుకు కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఉచిత బీపీ , షుగర్ టెస్ట్ లు నిర్వహించి మందులను అందజేశారు. టిబి సంబంధిత టెస్టులను చేసి అవసరమైన వారికి కింగ్ కోఠి జిల్లా హాస్పిటల్ నందు ఉచితంగా ఎక్రేలు తీయించారు. ఈ కార్యక్రమంలో దోమల్ గూడ యూపీహెచ్సీ డాక్టర్ భువనేశ్వరి, సిస్టర్ కిరణ్మయి ఇతర సిబ్బంది , కాంగ్రెస్ నాయకులు రమేష్, జైస్వాల్, బస్తీ వాసులు తుల్జారాం, రఘు, చింటూ తదితరులు పాల్గొన్నారు

# లింగోజిగూడ డివిజన్‌లో వన మహోత్సవం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :వన మహోత్సవం లో భాగంగా గురువారం జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జానకి ఎంక్లేవ్ పార్కులో కాలనీ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ధర్పల్లి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా మీ ఇంటి ముందు పెరిగే పిచ్చి మొక్కలను ఎప్పటికి అపుడు శుభ్రం చేసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో యు సి డి మేనేజర్ శ్రీనివాస్,పలుసం శ్రీధర్ గౌడ్, యస్వంత్ , అనసూయ, ప్రవీణ్ రెడ్డి, రోహిత్, నరేందర్, వెంకట్, జూపల్లి ప్రవీణ్, కాలనీ సభ్యులు మల్లికార్జున్, చంద్రశేఖర్, వెంకటేష్, రాంబాబు,రామ్ రెడ్డి, లక్ష్మ రెడ్డి, సురేంద్ర కుమార్, శాస్త్రి, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాల ప్రారంభం

**- జలమండలి డయల్-ఎ-సెప్టిక్-ట్యాంక్ కార్యక్రమాన్ని ప్రారంభించింది - జలమండలి ఎండి అశోక్ రెడ్డి వెల్లడి**





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ఓఆర్ ఆర్ పరిధిలో ఉన్న ప్రాంతాలలో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాల నిర్వహణ, క్లీనింగ్ కోసం జలమండలి డయల్-ఎ-సెప్టిక్-ట్యాంక్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగానే జలమండలి ఇప్పటికే ఉన్న ఎస్టీపీలు, ఎఫ్ ఎస్టీపీల వద్ద సెప్టిక్ వ్యర్థాలను రవాణా, డంపింగ్ కోసం అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (%ూాజ×%) సహకారంతో 50 మంది సెప్టిక్ ట్యాంక్ వాహనాల ఆపరేటర్లను ఎంపిక చేసింది.వీరికి సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాల నిర్వహణపై శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇవ్వడమే కాకుండా విధి నిర్వహణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా సామాగ్రితో పాటు, కార్మికులకు ప్రత్యేక యూనిఫాంను కూడా అందజేసింది. సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలను ఆస్కీ డైరెక్టర్ జనరల్ రమేష్ కుమార్, హెడ్ ఇన్ ఇన్చార్జ జనార్ధన్ రెడ్డి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ కలిసి ఆస్కీ భవన ప్రాంగణంలో జెండా ఊపి ప్రారంభించారు.జీహెచ్ ఎంసీ అవతల, ఓఆర్ ఆర్ లోపలి 7 కార్పోరేషన్ లు, 18 మున్సిపాలిటీలతోపాటు 18 గ్రామాల్లోని సెప్టిక్ ట్యాంక్ మానవ వ్యర్థాలను శుద్ధిచేసి.. పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

ఇంతకుముందు ఉత్పన్నమయ్యే సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను.. చెరువులు, కాలువలు, కుంటల్లో పారబోసి ఇటు పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి చేటుచేసే పరిస్థితి ఉండేది. దీనిని నివారించడానికి సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను శుభ్రపరిచే వాహనాలను అందుబాటులో తీసుకొచ్చారు. ఈ వాహనాలు సెప్టిక్ ట్యాంకర్ వ్యర్థాలను ప్రతిపాదిత ఎస్టీపీలల్లో డంపింగ్ చేసి, శుద్ధిచేయడం వల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తవు.

ప్రస్తుతం జలమండలి అంబర్ పేట్, నల్లచెరువు, నానక్ రామ్ గూడ, ఖాజాగూడ ఎస్టీపీల వద్ద 40 కేఎల్ డీ సామర్థ్యం గల కో-ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మించింది. అలాగే, ఇప్పటి వరకు మొత్తం 84 మిలియన్ లీటర్ల సెప్టేజ్ కో-ట్రీట్మెంట్ ప్లాంట్లలో శుద్ధి చేశారు.

వీటితోపాటు వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను అమర్చి ఉండటం వలన, వాహనాలను సమర్థవంతంగా పర్యవేక్షించడానికి తోడ్పడుతుంది.

ఈ సెప్టిక్ ట్యాంక్ క్లినింగ్ కోసం 155313 / 14420కు కాల్ చేసే అవకాశాన్ని జలమండలి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చింది.

ఈ కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎంలు పద్మజ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## 27న తలసీమియా రోగుల కోసం మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

- యువత, సామాజిక సేవకులు పాల్గొని రక్తదానం చేయండి
- మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకర్ విజ్ఞప్తి



వనస్థలిపురం, మేజర్న్యూస్ః జూలై 27వ తేదీన ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్రెడ్డి జన్మదినం సందర్భాన్ని పురస్కరించుకొని మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ తెలిపారు. తలసీమియా రోగుల కోసం ఆస్మాన్ఘడ్ తిరుమలహిల్స్ లోని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రెడ్డి నివాసం వద్ద ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే అభిమానులు, సామాజిక సేవకులు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, విధ్యార్ధి, యువత పాల్గొని రక్తదానం చేయాలని తద్వారా ప్రాణదాతలుగా నిలవాలని శంకర్ విజ్ఞప్తి చేశారు.

## ఆటోసాయినగర్లో పర్యటించిన కార్పోరేటర్ కళ్లెం



వనస్థలిపురం,మేజర్న్యూస్ః ఎడతెరిపి లేని వర్షాలతో వరద నీరు రోడ్లపై నిలవడంతో వాహన దారులు, కాలనీల వాసులకు ఇబ్బంది కలుగుతుందని కాలనీ వాసులు సమాచారం ఇవ్వడంతో స్థానిక కార్పోరేటర్ కళ్లెం నవజీవన్రెడ్డి శుక్రవారం ఆటోసాయినగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా హైడ్రా సిబ్బందితో కలిసి రోడ్లపై నిలిచిన వరద నీటిని దిగువకు వెళ్లే విధంగా చేశారు. వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో డిఆర్ఎఫ్ కంట్రోల్ రూమ్ 90001 13667, హైడ్రా 7702078739, కరెంట్ ఆఫీస్ హయత్నగర్ సెక్షన్ 8712472353, భాగ్యలత సెక్షన్ 8712472354, సివరేజ్ సూపర్వైజర్ 7989463445, కార్పోరేటర్ కార్యాలయం 7674031973 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ తెలిపారు.

## లైబ్రరీలో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు..!



ముషీరాబాద్,మేజర్న్యూస : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు లైబ్రరీలో నిర్వహించారు. లైబ్రరీ ప్రాంగణంలో వేడుకలు వద్దంటూ పోలీసులు అడ్డుకోవడంతో లైబ్రరీ గే ట్ వద్దే కేక్ కట్ చేసి నిరుద్యోగవిద్యార్థులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ తొలి ఛైర్మెన్ కే.ప్రసన్నారామ్మూర్తి, బీఆర్ఎస్నేత రామ్మూర్తి లల్లూ ముదిరాజ్ ఈ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మిద్దెసురేష్ టీఆర్ఎస్వీ పాల్గొన్నారు.పదేళ్ళ పాటు గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ గా పనిచేసి తనను లైబ్రరీలో వేడుకలు నిర్వహించుకునే అవకాశం ఇవ్వకపోవడం పట్ల ప్రసన్నరామ్మూర్తి ఆగ్రహం వ్యక్తం చేసారు తన హయాంలో అన్ని కార్యక్రమాలకు అనుమతి ఇచ్చామన్నారు.

# విద్యా హక్కు చట్టం అమలు చేయండి

**తెలంగాణ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ను కలిసిన సమాచార హక్కుచట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్**



హైదరాబాద్, మేజర్న్యూస్ రాష్ట్రంలో అధిక ఫీజులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకొని, అధిక ఫీజుల వసూళ్లను నియంత్రిచాలని, విద్యా హక్కు చట్టం తక్షణమే అమలు చేసి ప్రైవేట్ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లేకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులతోపాటు డొనేషన్లు,వార్షిక ఫీజులు, స్కూల్ డ్రెస్లు, పుస్తకాలు వంటివి బలవంతంగా అంటగట్టి దోపిడీకి గురిచేస్తున్నారని తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులపై మోయలేని తీవ్ర ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. సకాలంలో ఫీజులు చెల్లించలేకపోతే స్కూళ్ల నుంచి వెళ్లగొట్టడం, హాల్ టికెట్లు, టీసీలు ఇవ్వక పోవడం వంటి దుర్మార్గపు చర్యలకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించాలని, విద్య హక్కు చట్టం అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టాలీవుడ్ హీరో కిరణ్ కుమార్,రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ దిలీప్ రావ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రవీణ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర బస్తిలో శానిటేషన్పై అవగాహన సదస్సు

**- చెత్త రోడ్డుపై వేస్తే జరిమానాతో పాటు విద్యుత్ సరఫరా కట్ - లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ ఆటో టిప్పర్ వాహనాల డ్రైవర్లతో కలిసి గురువారం వడ్డెర బస్తిలో శానిటేషన్ పై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు చెత్తను ఇంటి దగ్గరకు వచ్చే ఆటో కి ఇవ్వాలని సూచించారు.రోడ్డుపై చెత్త వేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయ్ అని తెలిపారు, అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు.ప్రజలు రోడ్డుపై చెత్త వేస్తే జరిమానా తో పాటు ఇంటికి విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని హెచ్చరించారు.కాలనీ సభ్యులు ప్రతేక్య శ్రద్ధ తీసుకొని చేత రోడ్ లపై వేయకుండా చూడాలని అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డిప్యూటీ కమిషనర్ మల్లికార్జున , ఏ ఎం హెచ్ వో నాగేశ్ నాయక్ ,శ్రీధర్ గౌడ్, శ్రవణ్ గుప్తా, ప్రవీణ్ రెడ్డి, జూపల్లి ప్రవీణ్, అనసూయ, కాలనీ సభ్యులు ప్రభాకర్, వెంకట్, రాజు, కృష్ణ మరియు శానిటేషన్ జవాన్, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్లో విషాదం..

**భవనంపై నుండి దూకి 10వ తరగతి విద్యార్థిని ఆత్మహత్య**

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్లో దారుణ ఘటన చోటు చేసుకుంది. 10వ తరగతి విద్యార్థిని హన్సిక (14) ఆత్మహత్యకు పాల్పడింది ఈ ఘటన మియాపూర్లోని జనప్రియ అపార్ట్మెంట్స్లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హన్సిక ఒక ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతోంది. గురువారం సాయంత్రం సమయంలో ఆ బాలిక అపార్ట్మెంట్ భవనం పై నుండి దూకింది.తలకు బలమైన గాయాలు కావడంతో ఘటన స్థలంలోనే ఆమె మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు మియాపూర్ పోలీసులు తెలిపారు.

# నేటి నుండి శ్రావణ మాసం ప్రారంభం

ఈ మాసంలో ప్రతి ఇల్లు ఆలయాన్ని తలపిస్తుంది. నెల రోజుల పాటు ఉదయం , సాయంత్రం భగవన్నామస్మరణతో మారు మోగుతాయి. శ్రావణంలో చేపట్టే ఎలాంటి కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుందంటున్నారు పండితులు. అంత గొప్ప పవిత్రమాసం ప్రారంభమైంది.అంతేకాకుండా ఈ నెలలో ఎన్నో మంచి రోజులు, విశిష్ట పండుగలు రానున్నాయి.సనాతన ధర్మంలో (హిందూ) చంద్రమానం ప్రకారం మనకున్న పన్నెండు మాసాల్లో ఐదవది ఎంతో పవిత్రత కలిగినటువంటింది శ్రావణమాసం. ఈ నెలలో పౌర్ణమినాడు చంద్రుడు శ్రావణ నక్షత్రంలో సంచరించడం వలన ఈ మాసానికి శ్రావణమాసం అని పేరు వచ్చింది.వర్ష రుతువు ప్రారంభమవుతుంది. త్రిమూర్తుల్లో స్థితికారుడు దుష్ట శిక్షకుడు ,శిష్ట రక్షకుడు అయిన మహావిష్ణువుకు ఆయన దేవేరి(భార్య) మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసంగా చెప్పుకుంటారు. వివిధ రకాల పూజలు, వ్రతాలు ఆచరించడం వల్ల విశేష ఫలితాలు ప్రసాదించే దివ్యమైన మాసంగా పెద్దలు చెబుతారు.మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రావణ నక్షత్రం కావడం,అటువంటి పేరుతో ఏర్పడిన శ్రావణమాసం మహావిష్ణువు పూజకు ఎంతో ఉత్కృష్టమైనది.ఈ మాసంలో చేసే దైవ కార్యాలకు ఎంతో శక్తి ఉంటుందని వేద పురాణాలు చెబుతున్నాయి.

**శివారాధనకు ఎంతో విశిష్టత :** శ్రావణమాసం దక్షిణాయనంలో వచ్చే విశిష్టమైన మాసాల్లో శ్రావణమాసం ఒకటి. ఈ మాసం శివ పూజకు విశిష్టమైనది. ముఖ్యంగా భగవదారాధనలో శివ , కేశవ భేదం లేకుండా పూజించడానికి విశేషమైనది. ఈ నెలలో చేసే ఏ చిన్న దైవ కార్యమైనా కొన్ని వేల రెట్లు శుభ ఫలితాన్నిస్తుందని ప్రతీతి. సోమవారాలు పగలంతా ఉపవాసం ఉండి రాత్రి వేళలో స్వామివారికి రుద్రాభిషేకాలు , బిల్వార్చనలు చేస్తే పాపాలు కడతేరుతాయని శాస్త్ర వచనం.సోమవారాల్లో శివుడి ప్రీత్యార్థాం ఈ వ్రతాన్ని (ఉపవాసదీక్షను) చేయాలి. ఈ వ్రతంలో ఉపవాసం ఉండగలిగినవారు పూర్తిగా,అలా సాధ్యంకానీ పక్షంలో రాత్రి పూజ ముగిసిన అనంతరం ఆహారాన్ని భుజించవచ్చు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల అనేక శుభ ఫలితాలు కలుగుతాయి.వీటికి తోడు శ్రావణ శుక్ల పక్షంలో గల పదిహేను రోజులు ఎంతో విశేషమైన రోజులనీ ఒక్కోరోజు ఒక్కో దేవుడికి పూజలు చేయాలని వేద శాస్త్రలు చెబుతున్నాయి. ఈ మాసంలో భక్తితో ఆచరించే ప్రతి పూజకు తగిన ప్రతిఫలం ఉంటుందంటున్నారు పండితులు.



**మంగళ గౌరీ వ్రతం**

శ్రావణ మాసంలో అన్ని మంగళవారల్లో చేసే వ్రతమే మంగళగౌరీ వ్రతం. దీన్ని శ్రావణ మంగళవార వ్రతం అనీ , మంగళగౌరీ నోము అని వివిధ రకాలుగా పిలుస్తుంటారు. ఈ వ్రతాన్ని గురించి నారథుడు సావిత్రికి , శ్రీకృష్ణుడు ద్రౌపదికి తెలిపినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ వ్రతాన్ని కొత్తగా పెళ్లి అయిన వారు ఆచరించాలి. వివాహమైన తర్వాత వచ్చే శ్రావణంలో ఈ వ్రతాన్ని చేయడం ప్రారంభించాలి. శ్రావణమాసంలో వచ్చే అన్ని మంగళవారాల్లో ఈ వ్రతం క్రమం తప్పకుండా చేయాలి. ఐదు సంవత్సరాల పాటు మంగళగౌరీ వ్రతాన్ని ఆచరించి ఉద్యాపన చేయాలి. దీంతో వారు నిండు సుమంగళిగా ఉండడమే కాకుండా వారి కుటుంబంలో సుఖశాంతులు, అష్ట ఐశ్వర్యాలు ఉంటాయి. **వరలక్ష్మీ వ్రతం** శ్రావణమాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం ఈ వ్రతం చేయాలి. ఒకవేళ అప్పుడు వీలుకాకుంటే శ్రావణ మాసంలో మరొక శుక్రవారమైనా ఈ వ్రతం ఆచరించవచ్చు. పూజ మండపంలో నిండు కలశాన్ని ఏర్పాటు చేసుకుని దానికి వరలక్ష్మీ దేవి ముఖప్రతిమను అలంకరించి పూజ చేయాలి. తర్వాత తొమ్మిది ముడులతో తోరణాన్ని తయారు చేసి పూజ చేసిన అనంతరం ఈ శ్లోకాని పటించాలి.

**శ్లోకం : బధ్నామి దక్షిణే హస్తే నవసూత్రం శుభప్రదం**

పుత్ర పౌత్రాభివృద్ధించ దేహిమే రమే అని పటిస్తూ కంకణం చేతికి కట్టుకోవాలి. అలాగే మంత్రాలను పటిస్తూనే ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చి ఆశ్వీరాదాలు తీసుకోవాలి. ఈ వ్రతం స్వయంగా శివుడు పార్వతీదేవికి సూచించి సౌభాగ్యం , మంగళ్య బలాన్ని వివరించినట్లు ప్రసిద్ధి..

**శ్రవణ మాసంలోని విశిష్టతలు**

శుక్ల ద్వాదశి,దామోదర ద్వాదశి అని ఈ మాసంలో రెండు శుభ దినాలున్నాయి.శుక్ల పక్ష ఏకాదశి నాడు ఉపవాసం ఉండి మహావిష్ణునువును పూజించినట్లయితే మోక్షం లభిస్తుంది.

**శుక్ల పక్ష పౌర్ణమి:** శ్రావణపౌర్ణమి , రాఖీ పౌర్ణమిగా జరుపుకునే ఈ రోజు సోదర , సోదరీ సంబంధానికి సూచికగా రక్షబంధనం జరుపుకుంటున్నాం. అంతే కాకుండా ఈ రోజున నూతన యజ్ఞోపవిత్రధారణ , వేదభ్యాసాన్ని ప్రారంభం చేస్తారు.కృష్ణపాద్యమి , హయగ్రీవ జయంతి , కృష్ణపక్ష విదియ , రాఘవేంద్ర స్వామి ఆరాధన వంటి ముఖ్య రోజులు వచ్చేవి శ్రావణమాసంలోనే. కృష్ణాష్టమి , పొలాల అమావాస్య , గోవులను పూజించడం వంటివి సైతం ఈ నెలలో రావడం ప్రత్యేకత. ఎన్నో విశిష్టతలను సొంతం చేసుకున్న ఈ నెలలో చేయాల్సిన విధులు , పూజలు , వ్రతాలు , నియమాలు , తూచ తప్పకుండా ఆచరిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయి.

# క్రియేటర్లు కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి

## ఎస్సీ, ఎస్టి, గిరిజన, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24: క్రియేటర్లు కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టి గిరిజన, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఏఐజి డెవలప్‌మెంట్ సహకారంతో కళారాజ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో టీఎస్ఎఫ్ఏ 2025 సామాజిక, సినీ రంగాలలో విశిష్ట సేవలందించిన క్రియేటర్లకు అవార్డులను ప్రధానం చేశారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రముఖులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ యుగంలో సృజనాత్మకతను వెలికి తీయాలన్నారు. క్రియేటర్లు కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని, ప్రభుత్వ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. సినీ రంగానికి కళారాజ్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఏఐజి డెవలప్‌మెంట్ చైర్మన్ మొహమ్మద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ.. టీఎస్ఎఫ్ఏ 7వ ఎడిషన్‌ను ప్రారంభించడం తనకు ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. ప్రపంచ సృజనాత్మక సహకారానికి చిహ్నం అని అభివర్ణించారు. ఏఐజి దీర్ఘకాలిక విజన్ ను వివరించారు. టీఎస్ఎఫ్ఏ అందిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బాధితులకు ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరిలో పలువురు బాధితులను గురువారం మల్కా జిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎ స్ నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని మనో ధైర్యం కల్పించారు. ఆనంద్ బాగ్ ఏడిఆర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బీఆర్ఎ స్ వీ నాయకుడు నర్సింగ్ ను పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ధైర్యం నింపారు. అదే విధంగా డాక్టర్లను నర్సింగ్ ఆరోగ్యం గురించి ఆరా తీసి మెరుగైన వైద్య సేవలు అందించా లని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశించా రు. ఇటీవల మరణించిన మల్కాజిగిరి డివి జన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగరా నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఐఎన్ నగర్ కు చెందిన బీఆర్ ఎస్ నాయ కుడు పిట్ల నందు ప్రమాదవశాత్తు చేయికి గాయమై చికిత్స పొందుతున్నాడు. ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ ఉద్యమకారులు తోట నాగేష్, మహ్మద్ ఉస్మాన్, గద్వాల వంశీ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో

# అధికారుల అప్రమత్తంగా ఉండాలి

### జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ నగరంలో నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆదేశించారు. ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తున్న దృష్ట్యా గురువారం మేయర్ జోనల్ కమిషనర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, నగరంలో ఈ రోజు, రేపు వర్షాలు కురిసే అవకాశం ఉందని మేయర్ తెలిపారు. ఈ నేపథ్యంలో జోనల్ కమిషనర్లు, క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలని సూచించారు.హైడ్రా తో సమన్వయం చేసుకుంటూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.వర్షం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, నీటి నిలిచే ప్రాంతాల (వాటర్ లాగింగ్ పాయింట్స్)పై ప్రత్యేక దృష్టి సారించాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆదేశించారు. వర్షానికి సంబంధించిన ఫిర్యాదులు లేదా సహాయం కోసం ప్రజలు జీహెచ్ఎంసీ-డీఆర్ఎఫ్‌ను 040-29555500, 040-21111111 లేదా 9000113667 నంబర్లలో సంప్రదించాలని, లేదా హైడ్రాకు ఫిర్యాదు చేయాలని సూచించారు. వర్షాల వల్ల ప్రజలకు అసౌకర్యం కలగకుండా జీహెచ్ఎంసీ అవసరమైన చర్యలు తీసుకుంటుందని మేయర్ స్పష్టం చేశారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలు మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మౌలాలి, గాంధీ నగర్, మల్కాజిగిరి చౌరస్తాలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని హ్యాపీ బర్త్ డే కేటీఆర్ సార్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు భాగ్యా నంద్ రావు, తోట నాగేష్, మహ్మద్ ఉస్మాన్, హబీబుద్దీన్, దుంబాల సత్తయ్య, అమీనుద్ధీ న్, ఉషశ్రీ, ఆదినారాయణ, జోగు శ్రీనివాస్, వంశీ ముదిరాజ్, బుద్ధి నర్సింగ్ రావు, సాథిక్, మహేష్ గౌడ్, గౌలీకర్ శైలేంధర్, గౌలీకర్ దినే ష్, బాలస్వామి, రాందాసు నాగరాజు, నవాబ్ తదితరులు పాల్గొన్నారు

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# హైదరాబాద్‌కు బ్రాండ్ ఇమేజ్ తెచ్చిన నాయకులు కేటీఆర్ : ఎమ్మెల్యే వివేకానంద





జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రపంచపటంలోనే హైదరాబాద్ కు బ్రాండ్ ఇమేజ్ తెచ్చిన నాయకులు కేటీఆర్ అని ఎమ్మెల్యే కేపీ వివేకానంద కొనియాడారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలలో భాగంగా బహదూర్ పల్లిలోని కెఎం.పాండు మెమోరియల్ వొకేషనల్ జూనియర్ కళాశాలలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సౌజన్యంతో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక నాయకుల ద్వారా వొకేషనల్ విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందించారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, కళాశాల ఆవరణలో చెట్లను నాటి కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐటీ పరిశ్రమలకు హైదరాబాద్ ను కేంద్ర బిందువుగా అభివృద్ధి పరిచి పెట్టుబడులకు స్వర్గధామంగా కేటీఆర్ మార్చారని అన్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, నాయకులు సగ్గిడి పద్మా రావు, సత్యనారాయణ, మురళీ, దామోదర్, నారాయణ రావు, వొకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ మైమూన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్



నాగేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగండ్ల అపర్ణ సైబర్ జోన్ గేటెడ్ కమ్యూనిటీలో పర్యటించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గల అపర్ణ సైబర్ జోన్ గేటెడ్ కమ్యూనిటీ వాసుల విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ వాసులు తో సమావేశమై ఎక్కడ ఉన్నా సమస్యలు అడిగి తెలుసుకుని నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీలో చెత్త సేకరణ పనులు నిబంధనల ప్రకారం ప్రతి రోజు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య పనులు క్రమబద్ధంగా కొనసాగేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని అన్ని తెలిపారు.సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసిన వెంటనే అవసరమైన నిధులు మంజూరు చేయించి పనులను వేగంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ శీరీష, ఏఎంఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డి,ఎ ఈ రషీద్,అపర్ణ సైబర్ జోన్ గేటెడ్ కమ్యూనిటీ ప్రెసిడెంట్ లలిత్ చౌదరి,రాజీవ్ సింగ్ గారు, సిద్ధార్థ రెడ్డి,జోన్ గేటెడ్ కమ్యూనిటీ వాసులు జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది, సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్, శేఖర్, సుమన్, తిరుపతి, రాజు, గోవింద్, చందు, ప్రకాష్ వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన డాక్టర్ సుధా జైన్

### చేనేతకారులకు మరింత చేయూతనివ్వాలి జయేష్ గుప్తా



సోమాజిగూడ/మేజర్ న్యూస్: శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటైన జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన - 2025, నగర సోషలైట్, మిసెస్ ఇండియా ఆసియా పసిఫిక్ డాక్టర్ సుధా జైన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలు లో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులను ఆమె తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు.భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని డాక్టర్ సుధా జైన్ అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలేదని, నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు.నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ జూలై 28 తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

## గుల్మొహర్ పార్క్ కాలనీ సమస్యలపై.. ఎమ్మెల్యే గాంధీకి కాలనీ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేత



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : గుల్మొహర్ కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని గురువారం ఎమ్మెల్యే గాంధీని కలిసి కాలనీ అధ్యక్షుడు కె. షైక్ ఖాసిం ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ వారు మాట్లాడుతూ... గుల్మొహర్ కాలనీ నుంచి పాత బాంబే హైవే వైపు వెళ్లే మార్గం చాలా ఇబ్బందిగా ఉందని,ఈ ప్రాంతం బీహెచ్ఈఎల్ నుండి వచ్చే వాహనాల వలన కూడా ట్రాఫిక్ జాములతో సమస్యలు ఏర్పడుతున్నాయని. రోడ్డుపై విద్యుత్ స్తంభాలు, ఉన్న కారణంగా రోడ్లులో ట్రాఫిక్ మరింతగా పెరిగి ఉదయం, సాయంత్రం వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని అన్నారు.ద్విచక్ర వాహనాలు, కార్లు కాలనీ లోపలి నుండి వెళుండటంతో కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై అధికారులకు చాలా సార్లు పిర్యాదు చేశామని, కాగా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎమ్మెల్యే గాంధీకి వివరించారు.రోడ్ల విస్తరణ చేపట్టి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని అన్నారు.దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తానని, అదేవిదంగా నల్లగండ్ల చౌరస్తా విస్తరణ పనులు చేపట్టి, ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ కెవిబి సుబ్బారావు, గుల్ జనరల్ సెక్రెటరీ ఆనంద్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ విల్సన్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## సిఐటియు ఎల్బీనగర్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వమే క్యాంపులు పెట్టి లేబర్ కార్డులు అందజేయాలని, లేబర్‌బోర్డు ప్రవే శ పెట్టిన పథకాలను ఎలాంటి షరతులు లేకుండా కార్మికులకు అందించే విధంగా చూడాలని సిఐటియు ఎల్బీనగర్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య డిమాండ్ చేశారు. వనస్థలిపురంలోని లేబర్ అడ్డా వద్ద జరిగిన కార్మికుల సమావేశంలో సిఐటియు కార్యదర్శి ఎల్లయ్య, అధ్యక్షుడు పొట్టేపాక రామస్వామిలు పాల్గొని సమస్యల పరిష్కారం కోసం ఐకమత్యంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ఎదుళ్ల గోవింద్, ప్రధాన కార్యదర్శిగా ఆలేటి ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా వరమల్ల అంజయ్య, కంబాలపల్లి ముత్యాలు, గుండు కాశయ్య, పంది ముత్యాలు, సహాయ కార్యదర్శి పొట్టేపాక రామస్వామి,



దండు శ్రీను, కోశాధికారి కుక్కముడి వెంకటయ్య, ఆర్గనైజర్లుగా పేర్ల కృష్ణయ్య, కొత్తపల్లి ముత్యాలు, మామిడి గోపి, వసుకుల ముత్యాలు, కొమ్ము ఆంజనేయులు ఎన్నిక య్యారని ఆలేటి ఎల్లయ్య తెలిపారు.

## గచ్చిబౌలిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య



మాదాపూర్,మేజర్ న్యూస్ : సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం పట్టణం, గాంధీనగర్‌కు చెందిన చింతల యామిని (27) గచ్చిబౌలి ఇందిరానగర్‌లోని జేకే పీజీ హాస్టల్‌లో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తుంది మంగళవారం ఉదయం ఖమ్మం వెళ్లేందుకు కాచిగూడ రైల్వే స్టేషన్‌కు బయలుదేరిన ఆమె వాంతులు కావడంతో కొద్దిసేపటికే హాస్టల్‌కు తిరిగి వచ్చింది. అనంతరం తన రూమ్మేట్స్ నిఖిత, రాణిలతో కలిసి టిఫిన్ చేసి హాస్టల్‌లోనే ఉండిపోయింది. ఆఫీసుకు వెళ్లిన ఆమె స్నేహితులు సాయంత్రం గదికి తిరిగి వచ్చి చూడగా లోపలి నుంచి గడియ పెట్టి ఉంది. ఫోన్ చేసినా స్పందించకపోవడంతో హాస్టల్ నిర్వాహకుల సహాయంతో కిటికీ అద్దాలు పగులగొట్టి చూడగా కిటికీ గ్రిల్‌కు చున్నీతో ఉరి వేసుకుని కనిపించింది.పోలీసులకు సమాచారం అందించడంతో మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. యామినికి పెళ్లి సంబంధాలు చూస్తుండటంతో ఇష్టం లేక ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని భావిస్తున్నారు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాకపోవడంతో పోలీసులు ఆమె కాల్ డేటాను పరిశీలిస్తున్నారు. బుధవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ నాయకులు మాగంటి వజ్రనాథ్, మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# టిడిఆర్ "బిల్డ్ నౌ" విధానాలను ప్రశంసించిన జైపూర్ అధికారులు

## టిడిఆర్ పాలసీ బిల్డ్ నౌ లేఔట్ అనుమతులపై జెడిఏ సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసిన కమిషనర్ ఆర్ వి కర్ణన్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జిహెచ్ఎంసి పరిధిలో అమలు చేస్తున్న టిడిఆర్, బిల్డ్ నౌ విధానాలను జైపూర్ అభివృద్ధి సంస్థ కమిషనర్, అధికారులు ప్రశంసించారు. గురువారం జైపూర్ అభివృద్ధి సంస్థ (%జీణూ%) కమిషనర్ ఆనంది నేతృత్వంలోని ప్రణాళిక డైరెక్టర్ ప్రీతి గుప్తా, ఐటీ సలహాదారు ఆర్.కె. శర్మా, అసిస్టెంట్ టౌన్ ప్లానర్ రుషికేష్ కొల్టే, ఐటీ డిప్యూటీ డైరెక్టర్ పంకజ్ శర్మ లతో కూడిన ప్రతినిధి బృందం ట్రాన్స్ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (%ఱణ=%) పాలసీ, బిల్డ్ నౌ (%దీబఱశ్రీఐ చీశీష%) అనే ఏకీకృత భవన మరియు లేఅవుట్ అనుమతి వ్యవస్థ ల అధ్యయనం కోసం జిహెచ్ఎంసి నీ సందర్శించారు .జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో బృందానికి అధికారులు స్వాగతం పలికారు. కమిషనర్ ఆర్.వి. కర్ణన్ టిడిఆర్ పాలసీ ,2017 లో ప్రవేశపెట్టిన నూతన టిడిఆర్ పాలసీ ముఖ్యాంశాలు, పాలసీ ప్రయోజనాలు,భవన, లేఅవుట్ అనుమతుల కోసం ఉద్దేశించిన 'బిల్డ్ నౌ' అనే సింగిల్-విండో ప్లాట్‌ఫామ్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బృంద సభ్యులకు వివరించారు. ఈ విధానాల ద్వారా మరి జిహెచ్ఎంసి పరిధిలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు భూ సేకరణ సులభతరం చేయడంతో పాటు పౌర సేవలలో పారదర్శకత, సమర్థత, బాధ్యతను పెంచడం జరిగిందని కమిషనర్ బృందానికి తెలిపారు. అనుమతి ప్రక్రియ సమయాన్ని తగ్గించి, నిబంధనల అమలును పక్కగా అమలుకు వీలు కలిగిందని కమిషనర్ తెలిపారు. జిహెచ్ఎంసి విధానాలను ప్రశంసించిన బృంద సభ్యులు జైపూర్ నగర పరిపాల నను బలోపేతం చేసేందుకు, ప్రజలకు చేరువ చేసేందుకు ఇలాంటి వ్యవస్థలను అక్కడ అమలు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. అదనపు జిహెచ్ఎంసి చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ రావు, అదనపు సి సి పి లు గంగాధర్ , ప్రదీప్ కుమార్, ప్రతినిధుల అధ్యయన టూర్ సమన్వయ కర్త లు రాజ్ కుమార్ , విల్సన్ లు, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఏఐ, ఆటోమేషన్‌లో ప్రతిభను పెంపొందించేందుకు పెగా సిస్టమ్స్, స్మార్ట్‌బ్రిడ్జ్ భాగస్వామ్యం

హైదరాబాద్, 24 జూలై 2025: కృత్రిమ మేధ, ఆటోమేషన్‌లో ప్రతిభను పెంపొందించేందుకు పెగా సిస్టమ్స్, స్మార్ట్‌బ్రిడ్జ్ భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. హైదరాబాద్‌కు చెందిన స్మార్ట్‌బ్రిడ్జ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఈ భాగస్వామ్యం విద్యార్థులకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు అందించనుంది. ఈ సందర్భంగా పెగా ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ పెగా యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్ (యూఏపీ) ద్వారా విద్యార్థులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుభవపూర్వకంగా నేర్చుకోవచ్చన్నారు. ఈ ప్రోగ్రామ్ కింద 200 గంటలకు పైగా శిక్షణ, విశ్వవిద్యాలయ క్రెడిట్ కోర్సులు, గ్లోబల్ పెగా సర్టిఫికేషన్లు అందించనున్నామని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని భారతదేశంతో పాటు ఆసియా - పసిఫిక్, మధ్య ప్రాచ్య దేశాలలో కూడా అమలు చేయనున్నామని తెలిపారు. ఈ భాగస్వామ్యంతో స్మార్ట్‌బ్రిడ్జ్ భారతదేశం, ఆసియా-పసిఫిక్, మధ్యప్రాచ్య ప్రాంతాల్లోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలల్లో పెగా ప్రపంచ స్థాయి సర్టిఫికేషన్ ట్రాక్‌లు (లో-కోడ్, ఏఐ, డిజిటల్ ఆటోమేషన్ రంగాల్లో) అందించనుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వాస్తవ ప్రాజెక్ట్‌ల ఆధారంగా శిక్షణ పొందుతారన్నారు. దీంతో గ్లోబల్ కంపెనీలకు అవసరమైన డిజిటల్ నైపుణ్యం ఉన్న ఉద్యోగులు సిద్ధమవుతారన్నారు. వీరిని వెంటనే పనిలోకి తీసుకోవచ్చన్నారు. ఈ ప్రోగ్రామ్‌లో 90 గంటల క్రెడిట్ కోర్సులు (క్యాప్‌స్టోన్ ప్రాజెక్టులు, ప్రాక్టికల్ సెషన్లు), 120 గంటల గ్లోబల్ సర్టిఫికేషన్ కోర్సులు అందించనున్నామని తెలిపారు. విద్యార్థులు పెగా సర్టిఫైడ్ సిస్టమ్ ఆర్కిటెక్, సీనియర్ సిస్టమ్ ఆర్కిటెక్, బిజినెస్ ఆర్కిటిక్ వంటి అర్హతలను పొందవచ్చన్నారు. ఈ కోర్సులన్నీ మెంటర్లు నడిపే సెషన్లు, మాక్ ఇంటర్వ్యూలు, యాప్ స్టూడియో ఆధారిత ప్రాక్టికల్ ట్రైనింగ్‌లతో కూడిన బ్లెండెడ్ లెర్నింగ్ విధానంలో ఉంటుందన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ఈ శిక్షణా కార్యక్రమాలు సెల్ఫ్ ఫండెడ్ నమూనాలో అమలు చేయబడతాయన్నారు. ఇదే సమయంలో పెగా డిస్కౌంట్ ధరలకు సర్టిఫికేషన్ ఓచర్లు, ప్రపంచ స్థాయి శిక్షణ సామాగ్రి అందిస్తుందన్నారు. ఈ భాగస్వామ్యంతో భారతదేశంలోని తూర్పు, పశ్చిమ, ఉత్తర ప్రాంతాల విద్యా సంస్థలపై దృష్టి సారిస్తున్నామన్నారు. త్వరలోనే ఆసియా-పసిఫిక్, మధ్యప్రాచ్య దేశాలకు విస్తరించే యోచనలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా యూనివర్సిటీ పాఠ్యాంశాన్ని పరిశ్రమలో ఎక్కువగా అవసరమైన నైపుణ్యాలతో అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. ఇది విద్యా సంస్థలకు పాఠ్య పద్ధతుల్లో కొత్తదనం, మార్కెట్‌కు అనుగుణంగా బ్రాండింగ్, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ఉద్యోగార్థులకు ప్రయోజనం కలిగించే ఉన్నత స్థాయి స్కిల్లింగ్ మోడల్‌ను అందిస్తుందని తెలిపారు. విద్యా వ్యవస్థలో డిజిటల్ నైపుణ్యాల సాధనకు గొప్ప అవకాశాన్ని తీసుకువస్తోందన్నారు. స్మార్ట్‌బ్రిడ్జ్‌తో ఈ భాగస్వామ్యం పరిశ్రమ అవసరాలకు తగిన టెక్ ప్రతిభను వేగంగా శిక్షణ ఇచ్చి, సర్టిఫై చేసి, తొలి రోజు నుంచే రంగంలోకి దిగగల డిస్ట్రిబ్యూటెడ్ మోడల్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. మార్కెట్‌లో వేగం, నైపుణ్యం అపరివార్యంగా మారిందన్నారు. దీనికి తగినట్లు ఉద్యోగులను సిద్ధం చేయడం, వేగవంతం చేయడం, డిజిటల్ ప్రతిభలో కొరతను తగ్గించడం ఈ భాగస్వామ్యం లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా స్మార్ట్‌బ్రిడ్జ్ సీఈఓ అమరేందర్ కట్కం మాట్లాడుతూ భారత మార్కెట్‌కు సరిపడే శక్తివంతమైన ప్రతిభా కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి పెగా సిస్టమ్స్‌తో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ భాగస్వామ్యం వందలాది మంది విద్యార్థులకు గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందిన సర్టిఫికేషన్లు, పరిశ్రమకు అనుగుణమైన నైపుణ్యాలతో డిగ్రీ పూర్తి చేసే అవకాశం కల్పిస్తుందని చెప్పారు.

**పెగాసిస్టమ్స్ గురించి :** పెగా అనేది ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫార్మేషన్ కంపెనీ. ఇది బిల్డ్ ఫర్ చేంజ్ దిశగా ఎంటర్‌ప్రైజ్ ఏఐ డెసిషనింగ్, వర్క్‌ఫ్లో ఆటోమేషన్ పరిష్కారాలను అందిస్తుంది. ప్రపంచంలోని ప్రముఖ సంస్థలు పెగా ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి వినియోగదారులకు వ్యక్తిగత అనుభవాన్ని అందించేందుకు, సేవలను ఆటోమేట్ చేయడానికి, ఆపరేషన్లను సులభతరం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. పెగా 1983లో స్థాపితమైంది. నిరంతర మార్పులకు అనుగుణంగా వ్యవస్థలను నిర్మించేందుకు స్కేలబుల్, ఫ్లెక్సిబుల్ ఆర్కిటెక్చర్‌ను అందిస్తుంది. ఇవి నేటి వినియోగదారుల అవసరాలను తీర్చడంలో రేపటి మార్పులకు తగిన విధంగా సంస్థలను సిద్ధం చేయడంలో సహాయపడతాయి. మరింత సమాచారం కోసం: %ష్మ.జూవస్త్రు.ఏశీవ

# కుటుంబంలా ప్రేమించండి.. పిల్లులు, కుక్కల్లాగే ఆహారమివ్వండి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతీయ కుటుంబాల్లో పెంపుడు జంతువులతో అపారమైన అనుబంధం ఉంటుంది. వాటిని అచ్చం మనుషుల్లాగే చూస్తారు. తాము తినేదే పెడతారు. కానీ, వాటికి అవసరమైన పోషకాహారం మాత్రం అందించరు. ఈ సమస్య పరిష్కారానికి పెంపుడు జంతువుల ఉత్పత్తులు, సేవల విషయంలో అంతర్జాతీయంగా పేరొందిన మార్స్ సంస్థ వాటికి పిల్లులు, కుక్కల్లాగే ఆహారమివ్వండి అనే ప్రచారాన్ని ప్రారంభించింది. పెడిగ్రీ, విస్కాస్ బ్రాండ్ల కోసం, ముఖ్యంగా పిల్లులు, కుక్కల పోషకాహార అవసరాలపై అవగాహన కల్పించేలా ఈ ప్రచారచి త్రాలు రూపొందించింది. ఇందులోని సందేశం మామూలుదే, కానీ అందరికీ అవసరమైనది: అవి మీ కుటుంబమే కావచ్చు. కానీ వాటి పోషకాహార అవసరాలు వేరు. పెడిగ్రీ




బ్రాండ్ చిత్రంలో కుక్కలు తమ సహజమైన అలవాట్లతో ముఖ్యంగా ఆహారం విషయంలో స్పందిస్తాయని ఒక యజమాని తెలుసుకుంటారు. విస్కాస్ బ్రాండ్ చిత్రంలో పిల్లులను మనం కుటుంబసభ్యుల్లాగే భావిస్తున్నా, వాటి పోషకాహార అవసరాలు పూర్తిగా విభిన్నమైనవని తెలుసుకోవడం ద్వారా వారి మధ్య అనుబంధాన్ని చూపిస్తారు. ఈ ప్రచార చిత్రాలను బీబీడీఓ ఇండియా, బీబీడీఓ గుయెరెరో రూపొందించాయి. భారతీయ పశువైద్యులతో చేసిన సర్వే ఈ ప్రచారానికి ఆధారం. అందులో పెంపుడు జంతువులకు పెట్టే ఆహారం వల్ల వాటి ఆరోగ్యంపై ప్రభావం పడుతోందని చెబుతారు. ఈ పరిశోధన ప్రకారం ఇంట్లో వండిన ఆహారం వల్ల పెంపుడు జంతువులకు తగిన పోషకాలు అందట్లేదు. వాటికి పూర్తి సమతుల, ప్యాకేజ్డ్ పెట్ ఫుడ్స్ పెట్టడమే మంచిదని చాలామంది వైద్యులు చెబుతున్నారు. అలా పెట్టినప్పుడు వాటి అరుగుదల, శక్తి, చర్మ ఆరోగ్యం లాంటివి బాగున్నాయని వాళ్లు వివరించారు.

# ఎస్‌ఏపి ఓరియెంటెడ్ బీటెక్ ప్రోగ్రామ్ ప్రారంభించిన గురునానక్ యూనివర్సిటీ




అమీర్ పేట,మేజర్ న్యూస్:గురునానక్ యూనివర్సిటీ తన హైదరాబాద్ క్యాంపస్ లో ఎస్ఏపీ సమన్వయంతో రూపొందించిన ఎస్ఏపి ఓరియెంటెడ్ బీటెక్ ప్రోగ్రామ్ ను అధికారికంగా ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యారంగం, పరిశ్రమల మధ్య ఉన్న ఖాళీని తీర్చే దిశగా ఇది ఒక చారిత్రక నిర్ణయం. ఈ ప్రోగ్రామ్ విద్యార్థులకు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఎంటర్ప్రైజ్ టెక్నాలజీ నైపుణ్యాలను అందించేందుక ఎ రూపొందించబడిందన్నారు. ఎస్ఏపీ సర్టిఫైడ్ ట్రైనింగ్ పార్ట్నర్ల సహకారంతో రూపొందించిన ఈ కోర్సు ద్వారా విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఫార్చ్యూన్ 500 కంపెనీలు వినియోగించే ఎస్ఏపీ మాడ్యూళ్లపై ప్రాక్టికల్ అనుభవాన్ని పొందగలుగుతారు. ఈఆర్పీ రంగంలో అవసరమైన ముందు వరుస (ఫ్రంట్-ఎండ్), వెనుక వ్యవస్థలు (బ్యాక్-ఎండ్) పరిజ్ఞానం ఈ కోర్సులో భాగంగా కలుగుతుంది. ఇది విద్యార్థుల ఉద్యోగ అవకాశాలను గణనీయంగా మెరుగుపరచడానికి దోహదపడుతుందన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలను తెలంగాణ స్టేట్ ఎంప్లాయిస్ యూనియన్1535 ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం జూబ్లీహిల్స్ నియోజక వర్గంలోని జీవోదయ చిల్డ్రన్స్ హోంలో యూనియన్ అధ్యక్షుడు కె.ప్రమోద్ కేటీఆర్ పుట్టిన రోజు కేక్‌ను హోంలోని చిన్నారులతో కట్ చేయించారు అనంతరం హోంలోని విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమోద్ మాట్లాడుతూ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారధ్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్, కె.లింగం, సురేష్, రాజు, సతీష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అలనాటి నటుల నటన ఆదర్శప్రాయం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24 : తెలుగు సినీ చరిత్రలో స్వర్ణయుగంగా చెప్పుకునే రోజుల్లో ఎన్ టి ఆర్, ఏఎన్ఆర్, ఎస్వీఆర్ సావిత్రి జమున రాజశ్రీ వంటి మహామహుల నటన ఆదర్శప్రాయంగా నిలిచిందని శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. విఖ్యాత కవి డాక్టర్ సి నారాయణ రెడ్డి జయంతి పురస్కరించుకొని అలనాటి ప్రముఖ నటి రాజశ్రీ కి సినారె సాహిత్య నటనా పురస్కారం ప్రదానోత్సవ కార్యక్రమం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సీల్ వెల్ కార్పొరేషన్, శ్రుతిలయ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధు సూదనాచారి పాల్గొని పురస్కారాన్ని అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నాటి సినిమాలు విలువలు సందేశాలు మిళితంగా ఉండేవియన్నారు. సినారే పాటలు కాలం గడచినా కల కాలం నిలిచి ఉంటాయని తెలిపారు. నలంద గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ కు సినారె స్ఫూర్తి పురస్కారాన్ని అందజేశారు. అవార్డు గ్రహీత రాజశ్రీ మాట్లాడుతూ.. తాను సినారె పాటలను ఆస్వాదిస్తూ.. నటించానని తెలిపారు . మానసిక, ఆనందంగా ఉంటే ఎనభై వయస్సు కనిపించదన్నారు . పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ అధ్యక్షత వహించిన సభకు తొలుత కళా పత్రిక ఎడిటర్ రఫీ రాజశ్రీని సభకు పరిచయం చేశారు సగర సంఘం నాయకులు హరికిషన్, వంశీ సంస్థల అధినేత డాక్టర్ వంశీ రామరాజు, శ్రీమణి తదితరులు సభలో సంస్థ కార్యదర్శి ఆమని స్వాగతం పలికారు. ముందుగా తులసీరామ్, గాంధీ వ్యాఖ్యానం చేశారు. ప్రముఖ గాయని, గాయకులుఆమని, సుభాష్, రాజన్, సురేష్, శ్రీదేవి, శిరీష ఆలపించిన సినారె గీతాలు అలరించాయి.

# నమిశ్రీలి ఇష్టారాజ్యం..!

● అనుమతులు లేకుండా పనులు చేపడుతున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ● అడిగిన వారిపై విరుచుకుపడుతున్న యాజమాన్యం

● గతంలో తట్టి అన్నారంలోనూ ఇదే తంతు.. ● ఇప్పుడు మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో నిర్మాణ పనులు ప్రారంభం

● పర్మిషన్లు లేకుండానే మట్టి తవ్వకాలు ● నిర్మాణ కంపెనీకి అండగా రాజకీయ నాయకులు..!





హయత్ నగర్, మేజర్ న్యూస్ః పేరుకు పెద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ. కానీ, అనుమతులు లేకుండానే పెద్ద పెద్ద భవన నిర్మాణాలు చేపడుతోంది. పర్మిషన్లు లేకుండా కట్టడాలను ప్రారంభించి, భారీగా తవ్వకాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు పలుచోట్ల భారీగా భవన నిర్మాణాలు చేపట్టినా ఎలాంటి అనుమతులు లేకపోవడం ఆశ్చర్యకరమైన విషయమనే చెప్పాలి. ఇదే విషయమై స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ నిర్మాణ కంపెనీ వెనుక పెద్ద పెద్ద రాజకీయ నాయకులు ఉన్నట్లుగా స్థానిక ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తవ్వకాల్లో వచ్చిన రాళ్లు, మట్టిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న నమిశ్రీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ భాగోతంపై సూర్య పత్రిక ప్రత్యేక కథనం..

**మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో..** సరూర్ నగర్ మండల రెవెన్యూ పరిధిలోని మన్సురాబాద్ డివిజన్ లో ఉన్న ఆటోనగర్ పార్కింగ్ ప్రాంతం సర్వే నంబర్ 38 లో నమిశ్రీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ మట్టి మాఫియాకు తెరలేపింది. అర్ధరాత్రి తవ్వకాలు చేపడుతూ తెల్లవారే లోపు వందల కొద్ది టిప్పర్లతో మట్టిని అక్రమ రవాణా చేస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. ఉదయం సమయంలో అయితే అధికారులకి తెలిసి ఇబ్బందులకు గురి చేస్తారని అక్రమార్కులు అర్ధరాత్రి అక్రమ మట్టి తవ్వకాలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండికొడుతున్నారు. గతంలో కూడా ఇదే ప్రదేశం లో ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు చేయటంతో మైనింగ్ అధికారులు డిమాండ్ నోటీస్ లు జారీ చేసి జరిమానా విధించినా పట్టించుకోకుండా మళ్లీ అదే పనిగా తవ్వకాలు చేస్తున్నారు.



**అధికారుల నోటీసులు..** ఆటోనగర్ పార్కింగ్ ప్రాంతంలో జరుగుతున్న నమిశ్రీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ వారి అక్రమ తవ్వకాలపై గత నాలుగైదు రోజుల కింద మైనింగ్ అధికారులు స్థానికుల పిర్యాదు మేరకు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు సదరు తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని నోటీస్ లు కూడా ఇచ్చారు. దీంతో వనస్థలిపురం పోలీసులు అక్రమ తవ్వకాల వద్దకు వెళ్లి అక్కడ ఉన్న ఓ టిప్పర్ లారీని సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. మరో పది లారీలు అక్కడే ఉండగా తవ్వకాలను నిలిపివేశారు.

**తవ్వకాల్లో బ్లాస్టింగ్స్..** నమిశ్రీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ వారు ఏ నిర్మాణ కాంట్రాక్ట్ చేట్టినా త్వరగా పనులు పూర్తి చేయాలని భావిస్తూ వారు నిర్మాణం ప్రారంభించే స్థలాల్లో బ్లాస్టింగ్స్ చేస్తూ తవ్వకాలు చేపడుతున్నారు. గతంలోనూ
తట్టి అన్నారం పరిధిలో నాగోల్ నుంచి బండ్లగూడ వైపు వెళ్లే మార్గంలో హిందూ అరణ్య వద్ద చేపట్టిన నిర్మాణం వద్ద సెల్లార్ పనుల్లో కనీస సేఫ్టీ మేజర్ మేంట్స్ పాటించ కుండా రాత్రిం బవళ్లు పనులు కొనసాగించారు. విపరీతంగా బ్లాస్టింగ్స్ చేపట్టి స్థానికులను భయభ్రాంతులకు గురి చేశారు. అప్పటి ఆ పనులకు కూడా పర్మిషన్లు లేదని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోలేదు. దీంతో ఈ నిర్మాణ కంపెనీ వెనుక ఉన్న పెద్ద నాయకులే దీనిని నడిపస్తున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**పట్టించుకోని అధికారులు..**పనులు జరుగుతున్న చోటకు వెళ్లి ఆరా తీయగా, తామ హెచ్ఎండీఏ నుంచి అనుమతులు పొందామని దబాయిస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఎస్వో టీం, ట్రాఫిక్, మైనింగ్, జీహెచ్ ఎంసీ, రెవెన్యూ అధికారులు ఇటువైపు కూడా కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది. బండ రాళు ,, మట్టిని విక్రయిస్తుండడంతో ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుండగా, అధికారుల అలసత్వంతో ఇలా తవ్వకాలను పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో జరుగరాని ప్రమాదం ఏదైనా చోటుచేసుకుంటే నష్టం పెద్ద ఎత్తున జరుగుతుందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి సమస్యలు తలెత్తే అవకాశం ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు పట్టించుకుని మన్సూరాబాద్‌లో జరుగుతున్న అక్రమ తవ్వకాలు అరికట్టాలని, పర్మిషన్లు లేకుండా తవ్వకాలు జరుపుతున్న ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ వెనుక ఉన్న పెద్ద లీడర్లు ఎవరనే విషయాన్ని బయటకు తీసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బోనాల పండుగలో పోతరాజు వేషధారణలో రాణిస్తున్న పాతబస్తీకి ఉప్పుగూడకు చెందిన సోమ విజయ్ ముదిరాజ్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బోనాల పండుగ వచ్చిందంటేచాలు పోతరాజుల విన్యాసాలు,వీరంగాలు చెప్పలేనివి. అమ్మవారి బోనాల్లో పోతరాజులే ఎంతో కీలకపాత్రను పోషిస్తారన్నది జగమెరిగిన సత్యం. పోతరాజు వేషాధారణకు గత 32 సంవత్సరాలుగా పాతబస్తీ ఉప్పుగూడకు చెందిన సోమ విజయ్ ముదిరాజ్ పోతరాజు ప్రతి ఏటా బోనాల పండుగ వేడుకల్లో భక్తులనుంచి ఎంతో ఆదరణను చూరగొంటున్నాడు. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగలో పోతరాజు సోమ విజయ్ ముదిరాజ్ పాల్గొని పోతరాజు వేషం వేసి, అందరిని ఎంతో ఆకట్టుకుని,అందరిచేత ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా పోతరాజు సోమ విజయ్ ముదిరాజ్‌కు ప్రశంస పత్రాన్నికూడ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ,కాగ్రెస్ పార్టీ ఓ.బి.సి.సెల్ ఉపాధ్యక్షులు కాశమోని శ్యామ్‌రావు ముదిరాజ్, సంఘ సేవకులు శ్రీహరి,శివ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల వేడుకలకు పటిష్ట బందోబస్తు

**- ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి**

**- హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్**




హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ పరిధిలో ఆదివారం నిర్వహించనున్న బోనాల వేడుకలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని ఆయా ఆలయాల వద్ద బందోబస్తు చర్యలు చేపడుతున్నామని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఎక్కడైనా ప్రజలను ఇబ్బందులకు గురి చేసే ఘటనలు చోటుచేసుకుంటే వెంటనే సమాచారం అందించాలని సూచించారు.

## కేటిఆర్ జన్మదినం

**గుడిసెవాసులకు రెయిన్ కవర్స్ పంపిణీ చేసిన రవీందర్ యాదవ్**



చందానగర్,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటిఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా గురువారం బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలు చోట్ల గుడిసెలలో నివసిస్తు వర్షం కారణంగా ఇబ్బంది పడుతున్న పేదలకు తనవంతు సహాయంగా రెయిన్ కవర్స్ పంపిణీ చేశారు.

## చినుకు పడితే చిత్తడే..!



హయత్ నగర్, మేజర్ న్యూస్: రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు హయత్ నగర్ బస్టాండ్ ప్రాంగణం బురదమయంగా మారింది. ప్రాంగణంలోని బస్సులు ఆగే ప్రాంతంలో మొత్తం గుంతలు ఏర్పడి బస్సుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో బస్సులు రోడ్డుపై నిలపాల్సిన పరిస్థితి వస్తుందని సిబ్బంది చెబుతున్నారు. బస్సులు రోడ్డుపై నిలిపితే ఎలా ఎక్కేది అంటూ ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో గుంతలు ఏర్పడడంతో వాటిని దాటుకుని బస్సు ఎక్కాలంటే ఇబ్బందిగా మారిందని చెబుతున్నారు. ఆర్టీసీ అధికారులు గుంతల సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

## పోగొట్టుకున్న బాధితుల 35 మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన కంచన్‌బాగ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఏడాది అక్టోబరు నెల ఒటవ తేదినుంచి,2025 జూన్ ఒకటవ తేదివరకు 78 మొబైళ్లు పోగొట్టుకున్నట్లు బాధితులు నేరుగా తమ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. చైతన్యకుమార్ గురువారం జారీ చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. కంచన్‌బాగ్ పోలీసులు పోగొట్టుకున్న మొబైల్‌లమీద తమ పోలీసులు సిఈఐఆర్ పోర్టల్‌కింద రిజిస్టర్‌చేసి,ఐఎంఈఐ నెంబర్‌ద్వారా పోగొట్టుకున్న 78 మొబైళ్లలో 35 ఫోన్లను రికవరిచేసి,బాధితులకు అందజేయడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. ఈ కేసును అదనపు డి.సి.పి. కె. శ్రీకాంత్ పర్యవేక్షణలో చాంద్రాయణగుట్ట డివిజన్ ఏ.సి.పి. ఏ.సుధాకర్ ,ఇన్‌స్పెక్టర్ వై.కమల్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్.ఐ.కె.రాజు,హెచ్.సి.ఎం. ప్రవీణ్‌కుమార్,సి.రవీందర్,పి.సి.లు ఎం. మహేందర్‌రెడ్డి,వి.సక్రు,డి. లేఖానంద్‌లు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి, పోగొట్టుకుని పోయిన మొబైల్ ఫోన్లను రికవరి చేసినందుకు ప్రత్యేకంగా వారిని అభినందిస్తున్నట్లు డి.సి.పి. తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలను మార్చిన కేసీఆర్ : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలను మార్చారని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా గిఫ్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కేసీఆర్ కిట్లను తల్లి బిడ్డలకు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన కేసీఆర్ కిట్లతో మాత శిశు మరణాలు గణనీయంగా తగ్గి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్య కుంట డ్రైనేజ్, వర్షపు నీరు సమస్యను పరిష్కరించండి : ఆకుల సతీష్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : పాపయ్య కుంటలో డ్రైనేజీ వర్షిపు నీరు చేరి, కాలనీలను ముంచెత్తుతుందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాపయ్య కుంట డ్రైనేజ్, వర్షపు నీరు సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆకుల సతీష్ అధికారులను కోరారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో సర్వేనెంబర్ 105, నిజాంపేట్ లో పాపయ్య కుంట 8.3 ఎకరాల్లో విస్తరించుండగా దాదాపు 3 ఎకరాలు పార్కు చేయడం జరిగింది, మిగిలిన ఐదు ఎకరాలు చెరువు నందు 2021 వరకు ఎలాంటి మురికి నీరు కలిసే అవకాశం లేకుండా మంచినీటి చెరువుగా ఉండేదన్నారు. డ్రైనేజ్, వర్షపు నీరు పాపయ్య కుంటలోకి తీసుకొచ్చి కలపడమే కాకుండా పాపయ్య కుంట నుండి సిరి బాలాజీ వారికి పైప్ లైన్ గాని ఎస్ ఎన్ డి పి పని గాని చేయకపోవడం వల్ల వర్షం పడిన ప్రతిసారి పాపయ్య కుంట నీటితో మునిగి సిరి బాలాజీ దాకా రోడ్డుపై నీళ్ల మోకాలు లోతు ప్రవహిస్తున్నాయని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు సమస్యను పరిష్కరించడం లేదని, కార్పొరేషన్ మొత్తంలో ఎస్ ఎన్ డి పి 93 కోట్లతో చేసిన పనుల్లో2.20 కోట్ల వ్యయంతో పాపాయి కుంట నుండి సిరి బాలాజీ దాకా పనులు ఆమోదించిన ఇప్పటివరకు కనీసం పని ప్రారంభించలేదన్నారు. కానీ ప్రతి వర్షాకాలం శ్రీనివాస్ నగర్ కాలనీ నుంచి సిరి బాలాజీ వరకి రోడ్డు ఎప్పుడు మునుగడ ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని, నిధులు కేటాయించిన పని చేయకుండా నిధులు ఎక్కడికి వెళ్లాయని ఆకుల సతీష్ ప్రశ్నించారు. తక్షణమే పాపయ్య కుంటలోకి తుర్కచెరువు నుండి నీళ్లు రాకుండా రాజధాని స్కూల్ మీదుగా రెడ్డి అవెన్యూ వద్ద ఎస్ ఎన్ డి పి లో కలపాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు ఇండోర్ క్రీడా సామాగ్రిని అందచేసిన కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని, గురువారంకార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు బాగ్ అమీర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, స్థానిక నాయకులతో కలసి కేక్ కట్ చేసి, కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, ఇండోర్ క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కేటీఆర్ తన నాయకత్వ విజ్ఞానంతో, ప్రత్యేక దూరదృష్టితో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, తెలంగాణను ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు పొందేలా చేశారని అన్నారు. కేటీఆర్ ఆయురారోగ్యాలు, సంతోషాలు, విజయాలు అలవరచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ఆయన మరిన్ని ఘన విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో



బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు, తీగల కృష్ణారావు, బాబు, జగదీష్ గౌడ్, రవీందర్రావు, నరహరి, హరీష్, విష్ణు సంతోష్, మాధవి రెడ్డి, శైలజ, అనిత, రాధిక, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలి

### కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర సర్కార్ బీసీ సంఘాల డిమాండ్.. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రేపు అనగా శుక్రవారం జరిగే ఛలో ఢిల్లీ.. భాగీదారీ న్యాయ సమ్మేళనం- కాంగ్రెస్ పార్టీ ఓబిసి విభాగం లో భాగంగా ఢిల్లీలో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ , ఇతర నేతలతో, నాయకులతో కలిసి పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం వారు మాట్లాడు తూ.. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల సర్వే విధివిధానాలు, కుల గణన సర్వే శాస్త్రీయబద్ధంగా చేసిన తీరుపై సమీక్షా సమావేశం జరిగిందన్నారు.నేటి పరిస్థితుల్లో సామాజిక, విద్య మరియు ఆర్థికంగా %ాదీజ%ల అభివృద్ధి కోసం ఉద్యమం అవసరమని పేర్కొన్నారు.దీనికోసం రాష్ట్రం పంపిన బిల్లులు ఆమోదానికి కేంద్రంతో పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు.

## తెలుగు సారస్వత తెలంగాణ శాఖ కారిక కార్యవర్గానికి అభినందనలు

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలుగు జాతీయ సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. హైదరాబాదులోని కూకట్ పల్లిలో నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. తెలంగాణ శాఖ నూతన అధ్యక్షునిగా నియమితులైన కలిదిండి విశ్వనాథరాజు, ప్రధాన కార్యదర్శి చంద్రహాస్ ఇప్పలపల్లి తోపాటు ఇతర కార్యవర్గ సభ్యులకు జాతీయ తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, కార్యనిర్వహణ కార్యదర్శి కేశిరాజు రాంప్రసాద్ లు బొకేలు అందజేసి శాలువాలు కప్పి అభినందించారు. కార్యక్రమంలో తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ ఉపాధ్యక్షులు , ట్రెజరర్ సుధీర్, ఉపాధ్యక్షులు విద్య వెంకట్, నాయకులు ఏ వి ఆర్ మూర్తి, సముద్రాల కిరణ్, పద్మవర్మ అల్లూరి తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు



దుండిగల్ మేజర్ న్యూస్ : టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా రాజకీయ, సినీ, క్రీడ, వివిధ రంగాల ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా టీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గిఫ్ట్ ఏ స్మైల్ పేరుతో పేదలు, అవసరం ఉన్న వాళ్లకు సహాయం చేశారు. కాగా గురువారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు కలిసి పుష్పగుచ్చం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి ఉప్పల వెంకటేష్ పరామర్శ



తలకొండపల్లి, మేజ్‌న్యూస్ (జులై 24) : మండల పరిదిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఏదుల అశోక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. అశోక్ మృతి విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గురువారం పరామర్శించారు. గత నాలుగు రోజుల క్రితం విఠాయిపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో ఎదుల అశోక్ మృతి చెందగా బాదిత కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం చెప్పడం జరిగింది. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక చేయుత అందిస్తూ 5వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ జడ్పిటిసి పద్మ నరసింహ, గోపాల్ నాయక్, నల్లపురం శ్రీనివాస్ రెడ్డి, జోతయ్య, మరియు మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు మరియు నాయకులు గట్టు ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ముకరాల అశోక్ గౌడ్, కావాలి కృష్ణ, ఏదుల రాజు, కనుగుల జంగయ్య, ఆంజనేయులు గౌడ్, శరత్ చంద్ర, అనిల్, జినుకుంట్ల భాస్కర్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతానందన్ స్ఫూర్తితో ఉద్యమిస్తాం

### లోయపల్లి సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి ఊరుపక్క లింగం

మంచాల, మేజర్ న్యూస్ (జులై 24) : ప్రజా ఉద్యమాల స్ఫూర్తి ప్రధాత, విప్లవ జ్యోతి, కామ్రేడ్ వివిఎస్ అచ్యుతానందన్ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని సీపీఎం లోయపల్లి గ్రామశాఖ కార్యదర్శి ఊరుపక్క లింగం అన్నారు. బుధవారం రాత్రి లోయపల్లిలో కేరళ మాజీ ముఖ్యమంత్రి వివిఎస్ అచ్యుతానందన్ చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఊరుపక్క లింగం మాట్లాడుతూ.. కేరళ కమ్యూనిస్టు ఉద్యమంలో అభివృద్ధిలో ఆటుపోట్లు అన్నింటినీ దగ్గరగా చూసిన యోధుడన్నారు. తుది శ్వాస వరకు సాధారణ జీవితం గడిపారన్నారు. దేశ రాజకీయాల్లో మచ్చలేని మహానేత వివిఎస్ అన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన జీవితం అనేక తరాలకు ప్రేరణగా నిలుస్తుంది అన్నారు. ఆయన ఆదర్శాలను పాటిస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోడెగా రాములు, ఊరుపక్క యాదయ్య, నాయకులు ఈరమల్ల శేఖర్, పొదిలా లక్ష్మణ్, దోసపాటి సాయి, ఈరటి నవీన్, ముఖం నితిన్, గణేష్, బాలస్వామి, రాజేష్, వెంకి తదితరులు పాల్గొన్నారు.